జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 5 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# ఆటో డ్రైవర్‌ల పండుగ

- పాలనను గాడిలో పెడుతున్నాం
- ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా ఉంటుంది: సీఎం చంద్రబాబు
- అవినీతి లేకుండా పథకాలు అమలు చేస్తున్నాం
- ఆటో డ్రైవర్ల ఖాతాల్లో రూ.15 వేలు చొప్పున జమ చేస్తున్నాం
- వైసీపీ హయాంలో ఆటో డ్రైవర్లు ఎంతో ఇబ్బంది పడ్డారు
- తాము అధికారంలోకి వచ్చేనాటికి వ్యవస్థలన్నీ అగమ్యగోచరం



**అమరావతి**

2024 ఎన్నికలు తన చరిత్రలో ఎప్పుడూ చూడలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సూపర్ సిక్స్ ద్వారా దేశంలో ఎక్కడా ఇవ్వనన్ని సంక్షేమ పథకాలు ఇచ్చిన రాష్ట్రం ఏపీ అని ఉద్ఘాటించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో 'ఆటో డ్రైవర్ సేవలో' పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు సీఎం చంద్రబాబు. సెల్‌ఫోన్లు చూసుకొండి డబ్బులు వచ్చాయా.. చూసుకున్నారా.. కన్ఫర్మేషన్ మెసేజ్‌లు అందుకున్నారా.. అని సీఎం ఆటో డ్రైవర్‌లని అడిగారు. అవును రూ.15 వేలు వచ్చాయని ఆటోడ్రైవర్‌లు సీఎంకు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి నారా లోకేష్‌లు, కూటమి నేతలు, ఆటో డ్రైవర్లు భారీగా పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. అవినీతి లేకుండా పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్ల ఖాతాల్లో రూ.15 వేలు చొప్పున జమ చేస్తున్నామని ప్రకటించారు. వైసీపీ హయాంలో ఆటో డ్రైవర్లు ఎంతో ఇబ్బంది పడ్డారని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి వచ్చేనాటికి వ్యవస్థలన్నీ అగమ్యగోచరమని తెలిపారు సీఎం చంద్రబాబు. ఒక్కో వ్యవస్థను చక్కబెడుతూ - మిగతా3లో



## నాటి ఆర్జేడీ ఆటవిక పాలనవల్లే నేటికీ బీహారీల వలసలు

- గత రెండేళ్లలో బిహార్‌లో 50 లక్షల మందికి ఉపాధి
- ప్రధాని నరేంద్ర మోదీ
- ఆర్జేడీ హయాంలో విద్యావ్యవస్థ నిరాధరణకు గురైంది
- పిల్లలకు సరైన విద్యావశాలు దొరకలేదు
- అభివృద్ధి లేకపోవడంతో పేదరికంలో ఉన్న పేరెంట్స్ పిల్లలను బదులకు బదులుగా పనులకు పంపారు
- దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉంది
- బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుంది

వివరాలు 2లో..

# కూటమి ప్రభుత్వం ఆదుకుంది



- ఆటో డ్రైవర్లను గత ప్రభుత్వం గ్రీన్ టాక్స్‌తో నడ్డి విరిసింది..
- 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్
- స్త్రీ శక్తి పథకంతో ఇబ్బందిపడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకు ఆటో డ్రైవర్ల సేవలో పథకం

**అమరావతి**


'సమర్థమైన నాయకత్వం, ప్రణాళికాబద్ధమైన పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుంది. అందుకు కూటమి ప్రభుత్వ పాలనే నిలువెత్తు నిదర్శనమ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, హామీలకు కార్యరూపం ఇస్తూ ప్రజలం దరికీ అండగా నిలుస్తున్నట్టు తెలిపారు. స్త్రీ శక్తి పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. గౌరవ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని - మిగతా3లో



## సంక్షేమ పథకాలపై చర్చకు సిద్ధం

- వైసీపీకి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సవాల్
- దక్షిణ కొరియాలో ప్రముఖ కంపెనీలైన ఎల్జీ, కియా వంటి అనేక కంపెనీలను సందర్శించాం
- పోలవరాన్ని పట్టాలెక్కించి, 2028 ఆగష్టు నాటికి నీళ్లివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం
- దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి
- గత 5 ఏళ్లలో రాజధాని లేని రాష్ట్రంగా వైసీపీ చేస్తే.. నేడు అమరావతిని పరుగులు పెట్టిస్తున్నాం

### నక్సల్స్‌తో చర్చల్లేవ్..
## లొంగిపోండి



- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హెచ్చరిక
- మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు
- మావోయిస్టులను మార్చి 31, 2026 నాటికి నిర్మూలిస్తాం
- ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తాం
- నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలి
- కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలి

### రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో
# ప్రజలందరూ భాగస్వాములు కావాలి

- ప్రణాళికాబద్దంగా అడుగులు వేస్తూ రాష్ట్రాభివృద్దికి పాటుపడుతున్న కూటమి ప్రభుత్వం.
- "ఆటో డ్రైవర్ సేవలో"తిరుపతి జిల్లా వ్యాప్తంగా 14,375 మంది ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ మరియు మ్యాక్స్ క్యాబ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాహన యజమానులకు రూ.21.56 కోట్లలబ్ధి.
- రాష్ట్రవ్యాప్తంగా 2,90,699 లక్షలమంది లబ్ధిదారుల ఖాతాలో రూ.436 కోట్ల రూపాయలు జమ
- తిరుపతి నియోజకవర్గంలో 2307 మంది లబ్ధిదారుల ఖాతాలో రూ. 3.46 కోట్ల జమ
- :రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్



**తిరుపతి**

రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, స్టాంప్స్ శాఖామాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కచ్ఛపి ఆడిటోరియం నందు నిర్వహించిన 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం శక్తితో ఎదిగే శ్రమజీవికి ప్రభుత్వం చేయూతను అందించాలన్న ఉద్దేశంతో - మిగతా3లో



## దేశ పౌరుల రక్షణ కోసం భారత్ ఏ హద్దులనైనా మీరుతుంది

- దేశ పౌరుల భద్రతకు, దేశ సమగ్రతకు ముప్పు పొంచి ఉంటే ఎలాంటి నిర్ణయాత్మక చర్యలకు దిగుతామో ఇప్పటికే నిరూపించాం
- పాకిస్తాన్ భూభాగంలో భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేసినప్పుడు తాము మతం చూడలేదు
- కానీ పహల్గాంలో పౌరులను మతం అడిగి చంపారు
- భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

-మొదటిపేజీ తరువాయి

'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. తిరుపతి జిల్లాలో గల 7 అసెంబ్లీ నియోజకవర్గాల కేంద్రాలలో ఆయా శాసన సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నారన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రిగా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించారన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో అర్హులైన 14,375 మంది ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ మరియు మ్యాక్స్ క్యాబ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాహన యజమానులకు ఒక్కొక్కరికి రూ.15000/- చొప్పున 21,56,25,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని నేడు వారి ఖాతాలలో జమ చేశామన్నారు. ఆటో డ్రైవర్ సేవలో పథకంతో చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని మరోసారి రుజువైందన్నారు. ఈ పథకం ద్వారా తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది డ్రైవర్లకు 436 కోట్ల రూపాయలు అందించామన్నారు. గత వైసిపి ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో రూ. పదివేలు మాత్రమే ఇవ్వగా తమ ప్రభుత్వం 15000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తోం దన్నారు. జగన్ ప్రభుత్వం 260 కోట్ల రూపాయలు ఈ పథకం కోసం ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం 436 కోట్ల రూపాయలు ఇస్తోందని తెలిపారు. జగన్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఒక చేత్తో రూ పదివేలు ఇస్తూనే ఫైన్ ల ద్వారా 20,000 రూపాయలు దోపిడీ చేసిందన్నారు. అంతే కాకుండా పెట్రోల్, డీజిల్ ధరలు అమాంతంగా పెంచి జగన్ ప్రభుత్వం ఒక్కో ఆటో డ్రైవర్ పై ఏడాదికి 36 వేల రూపాయల భారం మోపిందన్నారు. జగన్ ప్రభుత్వంలో ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్ల పై విపరీతంగా చలాన్లు రాసి వేధించడమే కాకుండా రోడ్డు టాక్స్ లు భారీగా పెంచి ఆటో డ్రైవర్ల రక్తాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం జలగలా పీల్చేశారన్నారు. కానీ తమ కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు ఎలాంటి వేధింపులు లేవని, రోడ్ టాక్స్ లు, గ్రీన్ టాక్స్ లు లేవని, కార్మికుల, కర్షకుల పక్షపాత ప్రభుత్వంగా నేడు రాష్ట్రంలో సుపరిపాలన సాగిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లోనే 16 పథకాలను అమలు చేస్తున్నామన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పెన్షన్ల పెంపు, డీఎస్సీప్రకటన, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ తదితర పథకాలపై తొలి సంతకం చేశారన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ప్రతిగడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాల అమలు గురించి తెలిపి, వారి నుండి సలహాలు, సూచనలు స్వీకరించామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆటోడ్రైవర్ సేవలో పథకం వర్తింపచేస్తామన్నారు. 2014 సంవత్సరంలో నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లైఫ్ టాక్స్ ఎత్తివేసి ఆటోడ్రైవర్ లకు మేలు చేసిందన్నారు. ఆగస్టు15 న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం ద్వారా ఏడు కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని తద్వారా 300 కోట్ల రూపాయల లబ్ది వారికి కల్పించామన్నారు. 2019 లో వచ్చిన జగన్ ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటినీ ఆపివేయడమే కాకుండా పెట్టుబడి దారులను రాష్ట్రంనుండి తరిమికొట్టారని విమర్శించారు. అనంతరం వచ్చిన కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆహ్వానించి అనేక పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని తెలిపారు. అద్భుతమైన రాజధానిగా అమరావతి నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గమనించి ప్రజలందరు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. మ్యానిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినప్పటికీ ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15,000/- చొప్పున అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా నిరుపేద కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువు తుంటే వారందరికీ ఈ పథకాన్ని వర్తింపచేస్తున్నామన్నారు. పేదవారికి అండగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పనిచేస్తున్నారన్నారు. తిరుపతిలో 11 కొత్త హోటళ్ళు ప్రారంభం కానుందని తద్వారా ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ మరియు మ్యాక్స్ క్యాబ్ డ్రైవర్లకు మరింత లబ్ది కలగనుందన్నారు. ఈ సందర్భంగా అటో డ్రైవర్ సేవలో పథకం క్రింద తిరుపతి జిల్లా వ్యాప్తంగా 14,375 మంది ఆటో రిక్షా, మోటార్ క్యాబ్ మరియు మ్యాక్స్ క్యాబ్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాహన యజమానులకు రూ.21.56 కోట్ల మెగా చెక్కును మంత్రి లబ్దిదారులకు అందించారు.

ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ గౌ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, యువనాయకులు నారా లోకేష్ లు రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో వారు నడుపుతున్నారని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సహకారం అందిస్తోందన్నారు. ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీన స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పించామన్నారు. తద్వారా ఆటో డ్రైవర్లకు ఎదురౌతున్న ఇబ్బందులను కూటమి ప్రభుత్వం గమనించి ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ ఇతోదికంగా ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించి ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా తిరుపతి జిల్లాలో 2307 మంది లబ్దిదారుల ఖాతాలో 3,46,05,000 రూపాయలు జమ చేశామన్నారు. ఇంకా ఎవరైనా అర్హులై ఈ పథకం అందనివారికి కూడా లబ్ది కలిగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అమరావతిని అన్ని హంగులతో రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తి చేస్తున్నారని, అలాగే 2027 నాటికి పోలవరాన్ని కూడా పూర్తి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారన్నారు. ఆటో డ్రైవర్లకు ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని తీర్చడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం "ఆటో డ్రైవర్ సేవలో" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేడు ఘనంగా ప్రారంభించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,90,000 ఆటో డ్రైవర్ల కుటుంబాలకు, ప్రతి ఏడాది రూ.?15,000/- చొప్పున ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. అందులో భాగంగా తిరుపతి జిల్లాలో 14,375 మంది లబ్ధిదారులకు గాను ?21.56 కోట్ల రూపాయలు నేడు నేరుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ, సంక్షేమం విషయంలో ఎవరికీ ఇబ్బంది కలగకూడదన్న సంకల్పంతో ఈ పథకం అమలులోకి తెచ్చారన్నారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం "సూపర్ సిక్స్" పథకాల కింద డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగ నియామక పత్రాలు అందించిందన్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అత్యధికంగా ?4,000 నుండి ?15,000 వరకు పెన్షన్ అందిస్తోందన్నారు. దీపం పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రభుత్వం అందిస్తోందని, స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. రైతుల కోసం "అన్నదాత సుఖీభవ" పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ?రూ.6,000/-కు రాష్ట్రం అదనంగా ?రూ.14,000/- జోడించి ఏ రాష్ట్రంలో లేని విధంగా సంవత్సరానికి రూ.?20,000/- అందిస్తోందన్నారు. "తల్లికి వందనం"పథకం కింద ప్రతి విద్యార్థికి ?రూ.13,000/- చొప్పున తల్లుల ఖాతాలలో జమ చేస్తున్నారన్నారు.

# మారనున్న ఆ 26 రోడ్లు



**విశాఖపట్టణం :** విశాఖపట్నంలో రోడ్ల సదుపాయాలను మెరుగుపరిచే దిశగా వీఎంఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.174 కోట్లతో ఏడు రహదారులను నిర్మించనుంది. ఈ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపగా.. వీఎంఆర్డీఏ టెండర్లను కూడా ఖరారు చేసింది. తాజాగా పనులు ప్రారంభించేందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ రహదారులను భోగా పురం విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మించనున్నారు. విశాఖపట్నంలో రహదారి మౌలిక సదుపాయాలకు సంబంధించి కీలకమైన అడుగు పడింది. రూ.174 కోట్లతో ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ టెండర్లను ఖరారు చేయటంతో పాటుగా నిర్మాణ పనులను ప్రారంభించింది. 27 కిలోమీటర్ల మేరకు ఈ రహదారుల నిర్మాణం చేపట్టను న్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసం ధానించే జాతీయ రహదారిపై ప్రయాణీకుల రద్దీని సులభ తరం చేసేందుకు ఈ రోడ్లను నిర్మించనున్నారు.భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాలైన భీమిలి, ఆనందపురం, గంభీరం, అడవివరం-సోంత్యం వంటి ప్రాంతాలలో ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. వీఎంఆర్డీఏ , జీవీఎంసీ, రోడ్లు, భవనాల విభాగం సంయుక్తంగా ప్రతిపాదించిన 15 రోడ్లలో.. ఈ మేరకు ఏడు రోడ్లకు ప్రభుత్వం నుండి ఆమోదం లభించింది. వీటి పనులకు వీఎంఆర్డీఏ టెండర్లను ఖరారు చేసింది.2024లో విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కనెక్టింగ్ మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా కనెక్టివిటీని మెరుగుపరచాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే కొన్ని నెలల క్రితం, ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా.. ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా వీఎంఆర్డీఏ విశాఖపట్నంను అభివృద్ధి చేస్తుందని ఎఓఖీఅం చైర్మన్ ఎం. ప్రణవ్ గోపాల్ ఇటీవల వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు కీలకమైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.మరోవైపు ఈ ఏడు రోడ్లు త్వరలో అందుబాటులోకి రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ప్రయాణ ఒత్తిడిని తగ్గించే ముఖ్యమైన మార్గాలు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరగా చేరుకోవడానికి ప్రయాణికులకు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ఈ ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీ కింద పూర్తిచేయాలని వీఎంఆర్డీఏను ప్రభుత్వం ఆదేశించింది. వీటి వ్యయం రూ. 100 కోట్లు దాటిన నేపథ్యంలోఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్స్ట్రక్షన్' కాంట్రాక్ట్ మోడల్ కింద ఏడు రోడ్లకు టెండర్లను ఒకే టెండర్‌గా పిలిచారు. తాజాగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , వీఎంఆర్డీఏ అధికారులు సింహాచలం సమీపంలోని అడవివరం ప్రాంతంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు.అడవివరం - గండిగుండం.. చిప్పాడ - పోలిపిల్లి.. నేరెళ్లవలస - తాళ్లవలస.. బోయపాలెం - మంగమారిపేట.. పరదేశిపాలెం - గంభీరం.. శివశక్తి నగర్ - ఉడా హరిత ప్రాజెక్టు.. గంభీరం - హైవే.. వరకు 26 కిలో మీటర్ల మేరకు ఈ రహదారులను నిర్మించనున్నారు. ఇక రహదారుల నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయేవారికి టీడీఆర్ లు ఇస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా ఈ రోడ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

## చీరతో పట్టేసే చేప పిల్లలకు భలే డిమాండ్!

**కాకినాడ :** గోదావరి జిల్లాలో పులసకు ఉన్న క్రేజ్ ఎంటో అందరికీ తెలిసిన విషయమే.. కానీ ఇంచుమించు ఈ సీజన్‌లో అంతే క్రేజ్ ఉన్న గోదావరి వంటకం చీరమేను..చీరతో వేటాడే ఈ చేపపిల్లల టేస్ట్ గురించి మాంస ప్రియులు చాలా గొప్పగా చెబుతారు.. గోదావరిలో లభ్యమయ్యే ఈ చీరమేను రేటు కూడా అంతే స్థాయిలో కూడా ఉంటుంది.. ఎందుకంటే ఇది అరుదుగా దొరికే సీజనల్ చీరమేను కావడం దీనికి ప్రధాన కారణం కూడా.. పూర్వ కాలంలో శేరు, తవ్వ, సోల కింద కొలిచి అమ్మే ఈ చీరమేను ఇప్పుడు కిలోల లెక్కన అమ్మకాలు సాగిస్తున్నారు.. ఒక కిలో చీరమేను రూ.3000 నుంచి రూ.4000 వరకు విక్రయాలు జరుగుతుండగా పావుకిలో చొప్పున కూడా అమ్మకాలు చేస్తుంటారు స్థానికంగా ఉన్న మత్స్యకారులు.. తాజాగా చీరమేను సీజన్ కావడంతో పుదుచ్చేరీ యానం మార్కెట్‌లో చీరమేను ను కొనేందుకు ఎగబడుతున్నారు నాన్ విజిటేరియన్స్...గోదావరిలో సెప్టెంబరు, అక్టోబర్, నవంబర్ మాసాల్లో చీరమేను అరుదుగా దొరుకుతుంది కాబట్టే దీనికి ఇంత ధర పలుకుతుందంటుంటారు చీరమేను గురించి తెలిసిన వారు.. గోదావరి ప్రవాహం ఓ వైపు, గోదావరిపై వీచే శీతల చల్లగాలులు మరోవైపు ఈ ప్రభావానికి దొందు జాతికి చెందిన చేపపిల్లలు సమూహంగా నీటి ఉపరితలంపై నురగలా తేలుతూ కదులుతుంటాయి.. నీటి అలల తాకిడికి నురగ కూడా తోడవ్వడంతో ఈసమూహాన్ని గుర్తించడం మత్స్యకారులకు చాలా తేలిక అవుతుంది.ఈ సమూహం కదలికను ముగ్గురు కలిసి చీరతో అడ్డుకుని పట్టుకుంటారు.. ఇది గట్టుపైకి తీసుకువచ్చి నీళ్లల్లో కడిగి బకెట్లలో ఉంచుతారు.. వలకు చిక్కని చిన్న చేపపిల్లలు కావడం, సమూహంగా కదలడంతో వలకు చిక్కవు గనుక ఈ చేపపిల్లలను చీరతో మాత్రమే పట్టుకునేందుకు వీలవుతుంది.. అందుకే వీటికి చీరమేను అనే పేరు వచ్చిందంటారు.. అయితే ఇప్పుడు సీడ్ నెట్ అందుబాటులో ఉండడంతో వీటితోనే చీరమేనును పట్టుకుంటున్నారు.గోదావరిలో అరుదుగా దొరికే ఈ సీజనల్ చీరమేను కోసం మాంస ప్రియులు ఎందుకు అంతగా ఎగబడతారు అంటే వీటితో చేసిన వంటకాలు అంత రుచిగా ఉంటాయని చెబుతుంటారు..

## ఆటో డ్రైవర్ల పండుగ..



-మొదటిపేజీ తరువాయి

పాలనను గాడిలో పెడుతున్నామని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చాకే రోడ్లు బాగుచేశామని వివరించారు. స్త్రీశక్తికి ముందే ఆటో డ్రైవర్ల గురించి ఆలోచించామని తెలిపారు. ఆటో డ్రైవర్లకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మాటిచ్చారు. పేదల ఆరోగ్యం కాపాడే బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు. యునివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్‌తో అందరినీ ఆదుకుంటామని తెలిపారు. రూ.25 లక్షల వరకు హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఉద్ఘాటించారు. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చామని నొక్కిచెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 750 సేవలు నేరుగా అందిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**ఆటో డ్రైవర్‌ల పండుగ..**

'ఓజీ సినిమా చూశారు.. దసరా పండుగ చేసుకున్నారు. విజయవాడ ఫెస్టివల్ చాలా బాగా జరిగింది. ఈరోజు ఆటో డ్రైవర్‌ల పండుగలో ఉన్నాం. ఆయుధ పూజ తరహాలో వాహన పూజ చేశారు. ఆటో డ్రైవర్‌లు పేమెంట్లు అన్ని సెల్‌ఫోన్ ద్వారానే చేస్తున్నారు. ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేదు.. చెప్పిన రోజు చెప్పినట్లుగా పనిచేసే ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వం. ఆటోడ్రైవర్లకు ఎన్నో కష్టాలు ఉన్నాయి... రోడ్లు అన్ని అధ్వానంగా ఉన్నాయి. నేను, పవన్ కల్యాణ్ , బీజేపీ కలిసి ఎన్డీఏ కూటమిని గెలిపించాలని పిలుపు ఇచ్చాం. 94శాతం స్ట్రైయిక్ రేటు వచ్చింది. రానున్న రోజుల్లో ఈ స్ట్రైయిక్ రేటు పెరగాలి. 16 నెలల క్రితం అంతా అగమ్య గోచరం. రాత్రి, పగలు ఆలోచించాం. ఏపీని కాపాడటానికి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వచ్చాం. చరిత్రలో ఎప్పుడైనా ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చూశారా. 175 నియోజకవర్గాలల్లో ఆటో డ్రైవర్‌ల పండుగ జరుగుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఆదుకుంది

-మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలు వింటూ ఎల్లప్పుడూ వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి వర్గానికి అండగా ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో వివిధ సందర్భాల్లో ఆటో డ్రైవర్లను కలిసినప్పుడు గ్రీన్ టాక్స్ తో పడుతున్న ఇబ్బందులు నా దష్టికి తీసుకువచ్చారు. రహదారుల నిర్వహణ చేయకపోవడం వల్ల ఏ విధంగా నష్టపోతున్నది చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిన్నర లోపే ఆ సమస్యలకు పరిష్కారం చూపాం. గత ప్రభుత్వం వాహన మిత్ర పేరిట రూ. 10 వేలు ఇచ్చింది. ఇచ్చిన రూ. 10 వేలు రోడ్ల మీద గుంతలు పూడ్చకపోవడం వల్ల ఆటోలకు మరమ్మత్తులు చేయించుకోవడానికి కూడా చాలేవి కాదు అన్నారు. ఆ సమస్యను పరిష్కరించేందుకు అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన రోడ్లకు మరమ్మత్తులు చేశాం. అవసరం ఉన్న చోట కొత్త రోడ్లు నిర్మించాం. కార్యక్రమంలో రాష్ట్ర రవాణ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలపై చర్చకు సిద్ధం..

నంద్యాల, అక్టోబర్ 4: బనగానపల్లెలో ఆటోడ్రైవర్ల సేవలో కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు దక్షిణా కొరియా పర్యటనకు వెళ్లానని తెలిపారు. దక్షిణ కొరియాలో ప్రముఖ కంపెనీలైన ఎల్జీ, కియా వంటి అనేక కంపెనీలను సందర్శించామన్నారు. పోలవరాన్ని పట్టాలెక్కించి, 2028 ఆగస్టు నాటికి నీళ్లివ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి వైసీపీ నేతలతో చర్చకు ఎక్కడైనా సిద్ధమే సవాల్ చేశారు. గత 5 ఏళ్లలో రాజధాని లేని రాష్ట్రంగా వైసీపీ చేస్తే.. నేడు అమరావతిని పరుగులు పెట్టిస్తున్నామన్నారు మంత్రి. యావత్ దేశం అమరావతి అభివృద్ధి వైపు చూసే పరిస్థితి ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమం %-% అభివృద్ధి సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో అధ్వాన్న, గుంతల రోడ్లతో ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతిని వాటి రిపేర్ల వ్యయం తడిసిమోపెడు అయ్యేదని విమర్శించారు. రాష్ట్రంలో రూ. 4,500 కోట్లతో రహదారుల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నా యని తెలిపారు. బనగానపల్లెలో వీధివీధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు వేస్తున్నామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

## అరణి శ్రీనివాస్ కు తప్పని పాత వాసనలు

**తిరుపతి :** తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆగ్రహంగా ఉన్నట్లు కనిపిస్తుంది. వైసీపీ నుంచి వచ్చి పార్టీలో చేరినా ఆరణి శ్రీనివాసులకు తిరుపతి నియోజకవర్గం టిక్కెట్ ఇచ్చారు. టీడీపీ బలంగా ఉన్నప్పటికీ, అక్కడ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తనకు కావాలని గట్టిగా కోరినప్పటికీ పవన్ కల్యాణ్ తిరుపతి నియోజకవర్గం సీటును పట్టుబట్టి జనసేన ఖాతాలో వేసుకున్నారు. పొత్తులో భాగంగా రాయలసీమలోని తిరుపతితో పాటు రైల్వే కోడూరు నియోజకవర్గాలను ఎంచుకున్నారు. చంద్రబాబు నాయుడు కూడా నాడు పొత్తులో భాగంగా తిరుపతి సీటును జనసేనకు కేటాయించారు. దీంతో కూటమి గాలిలో ఆరణి శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వైసీపీ నుంచి జనసేనలోకి గతంలో చిత్తూరు ఎమ్మెల్యేగా వైసీపీలో ఉన్న ఆయన పార్టీ మారి తిరుపతి జనసేన ఎమ్మెల్యే అయ్యారు. కానీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆరణి శ్రీనివాసులు పార్టీ క్యాడర్ ను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టీడీపీ, జనసేన క్యాడర్ ను పక్కన పెట్టి కొందరు వైసీపీ నేతలకు టచ్ లో ఉన్నారంటూ ఆరో?పణలు పలు దఫాలు ఎదుర్కొన్నారు. జనసేన నాయకులే ఆరణి శ్రీనివాసులుపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. మరొకవైపు వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలకు కూడా ధీటుగా ఆరణి శ్రీనివాసులు స్పందించక పోవడం కూడా ఆరణిపై ఆగ్రహానికి కారణమయిందంటున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానంపై ఆరోపణలు, విమర్శలు చేస్తున్నప్పటికీ పాత పరిచయాలతో ఆరణి శ్రీనివాసులు స్పందించడం లేదన్న అనుమానం పార్టీ నాయకత్వంలో వక్తమవుతుంది.. ఇటీవల తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ క్లాస్ పీకారని తెలిసింది. ఇలాగైతే ఎలా.. కూటమిలోని మూడు పార్టీల కార్యకర్తలను కలుపుకుని పోవాలని పవన్ కల్యాణ్ చెప్పారట. పాత పరిచయాలుంటే వాటిని వదిలేయాలని, జనసేనలో కొనసాగాలనుకుంటే మారాలని ఆరణి శ్రీనివాసులుకు పవన్ కల్యాణ్ ఒకింత సీరియస్ గానే చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆరణి శ్రీనివాసులు ఇటీవల భూమన కరుణాకర్ రెడ్డి చేసే విమర్శలకు స్పందిస్తున్నారనితెలిసింది. మరొకవైపు తిరుపతి నియోజకవర్గంలోని జనసేన నేతల నుంచి కూడా పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు ఆరణి శ్రీనివాసులుపై పవన్ కల్యాణ్ ఒక కన్నేసి ఉంచినట్లు సమాచారం.

# టీడీపీ నాయకులే కల్తీ లిక్కర్ డాన్‌లు

ప్రభుత్వ అండదండలతోనే కల్తీ మద్యం తయారీ

రాష్ట్రంలో టీడీపీ నాయకుల గుప్పెట్లో మద్యం సిండికేట్

కరోనా పరిస్థితులను అవకాశంగా మలుచుకుని కల్తీ మద్యం తయారీ

శానిటైజర్ తయారీ పేరుతో అక్రమంగా స్పిరిట్ కొనుగోలు

ప్రతి మూడు క్వార్టర్ బాటిల్ విక్రయాల్లో ఒకటి కల్తీ బాటిల్

బెల్ట్ షాపులు, పర్మిట్ రూమ్‌లు ఏర్పాటు విచ్చలవిడిగా తాగిస్తున్నారు

హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశం లో ప్రభుత్వంపై వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి

**హైదరాబాద్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)**
రాష్ట్రంలో టీడీపీ నాయకులు కల్తీ మద్యం డాన్‌లుగా మారి, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వైయస్సార్సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులే పారుతోందని, టీడీపీ నేతలు కల్తీ మద్యం తయారీని పరిశ్రమ స్థాయికి తీసుకువెళ్ళారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త మద్యం పాలసీ ముసుగులో విచ్చలవిడిగా ప్రైవేటు వ్యక్తులకు మద్యం దుకాణాలు కేటాయించి, గ్రామగ్రామాన బెల్ట్ షాప్‌లను ఏర్పాటు చేయించి, ఈ కల్తీ మద్యాన్ని వాటి ద్వారా విక్రయిస్తున్నారని ధ్వజమెత్తారు. నాణ్యమైన మద్యం పేరుతో సీఎం చంద్రబాబు చెబుతున్నది ఈ కల్తీ మద్యం గురించేనని, ప్రజల ప్రాణాలను బలిపెట్టి, టీడీపీ నేతలు తమ జేబులు నింపుకుంటున్నారని దుయ్యబట్టారు. ఇంకా ఆయనేమన్నారంటే...

**డిస్టిలరీల స్థాయిలో కల్తీ మద్యం తయారీ యూనిట్లు**
నాణ్యమైన మద్యం సరఫరా చేస్తానని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, లక్షలాది మంది ప్రాణాలను పణంగా పెట్టి తెలుగుదేశం నాయకుల జేబులు నింపడమే ధ్యేయంగా కల్తీ మద్యం తయారీకి సహకారం అందిస్తున్నాడు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ అండదండలతో టీడీపీ నాయకులే కల్తీ లిక్కర్ తయారు చేసి మందుబాబుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వైయస్సార్సీపీ హయాంలో ప్రభుత్వమే లిక్కర్ అమ్మకాలు జరిపితే దానిపై విషప్రచారం చేసిన చంద్రబాబు, కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడంతో వారు రెచ్చిపోయి కల్తీ లిక్కర్ తయారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా మదనపల్లె సమీపంలోని తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువులో శుక్రవారం అనుమతి లేకుండా ఏకంగా ఒక డిస్టిలరీ యూనిట్ స్థాయిలో రోజుకు 15వేల కేసుల కల్తీ లిక్కర్ తయారు చేసి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ఈ కేసులో మండల స్థాయి టీడీపీ నేత కట్టా సురేంద్రనాయుడు తోపాటు ఎనిమిది మంది కూలీలను ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. కానీ ఈ కల్తీ మద్యం రాకెట్ వెనుక రింగ్ మాస్టర్, సూత్రధారుల పేర్లపై ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించడం లేదు. అన్నమయ్య జిల్లాకు చెందిన ప్రభుత్వ కీలక నేతను చంద్రబాబు, నారా లోకేష్ లే కాపాడుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేలా ప్రతి రెండు జిల్లాలకు ఒక యూనిట్ నెలకొల్పి లిక్కర్ దందా సాగిస్తున్నారు. తాగడానికి మంచినీళ్లు లేని గ్రామాలున్నాయి కానీ, మద్యం సరఫర జరగని గ్రామాలు ఏపీలో లేవు. వేళలతో సంబంధం లేకుండా 24 గంటలూ ఇంటికే మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిల్లర అంగళ్లలో సైతం మద్యం విక్రయాలు జరుగుతున్నాయంటే పరిస్థితి ఎంత ఘోరంగా తయారైందో చెప్పాల్సిన పనిలేదు.

**లిక్కర్ స్కాం పేరుతో వైయస్ఆర్‌సీపీపై బురదచల్లారు**
వైయస్సార్సీపీ హయాంలో లిక్కర్ కుంభకోణం జరిగిందని ప్రజలను నమ్మించడానికి చంద్రబాబు చేయని కుటిల ప్రయత్నం లేదు. ఆధారాలు లేకపోయినా వైయస్సార్సీపీ నాయకులను, వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన అధికారులను కక్షపూరితంగా అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టులు చేసి వేధించడమే ధ్యేయంగా లిక్కర్ కుంభకోణం సృష్టించారు. మాజీ ఐఏఎస్‌లు ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితోపాటు ఎంపీ మిధున్‌రెడ్డిలను అక్రమంగా అరెస్ట్ చేశారు. తప్పుడు వాంగ్మూలాలు సృష్టించి అరెస్టులు చేసినా ఆ కేసులు కోర్టుల్లో నిలబడలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ వరుసగా చీవాట్లు తింటోంది. కూటమి ప్రభుత్వ మోసాలతో ప్రజలు విసిగిపోయారు. 16 నెలల పాలనలోనే తీవ్రమైన వ్యతిరేకత తెచ్చుకుంది.

**స్పిరిట్ తో కల్తీ మద్యం తయారీ**
రాష్ట్రంలో కల్తీ మద్యం రాకెట్ దందాను టీడీపీ మద్యం సిండికేట్ వ్యవస్థీకృతం చేసింది. ప్రభుత్వ పెద్దల అండదండలతో జిల్లాలు, రీజియన్ల వారీగా పంచుకుని మరీ కల్తీ మద్యం దందాను సాగిస్తోంది. నాడు కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో స్పిరిట్‌ను కొనుగోలు చేయడానికి కేంద్రం ఇచ్చిన ఆదేశాలను టీడీపీ మద్యం సిండికేట్ తమ దందాకు అవకాశంగా మలుచుకుంది. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల్లోని స్పిరిట్ తయారీ పరిశ్రమల నుంచి డిస్టిలరీల పేరిట అవసరానికి మించి 'ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ (వాడుక భాషలో స్పిరిట్ అంటారు) ను అక్రమంగా కొనుగోలు చేస్తోంది. ఆ విధంగా భారీగా కొనుగోలు చేసిన స్పిరిట్‌తో కల్తీ మద్యం తయారు చేస్తున్నారు. అందుకోసం కల్తీ మద్యం యూనిట్లలో యంత్ర సామగ్రిని తెప్పించి పక్కాగా భారీ ప్లాంట్లనే నెలకొల్పారు. అక్రమంగా సేకరించిన స్పిరిట్‌ను డైల్యూట్ (పలుచన) చేసి అందులో కారమెల్, కలర్డ్ ఫ్లేవర్లు (రంగు నీళ్లు) కలిపి కల్తీ మద్యం తయారు చేస్తున్నారు. వివిధ ప్రముఖ బ్రాండ్ల పేరిట లేబుళ్లు, బిరడాలు ఇతర ప్రాంతాల్లో తయారు చేయించి తెప్పిస్తున్నారు. ఆ కల్తీ మద్యాన్ని బాట్లింగ్ చేసి బ్రాండెడ్ మద్యంగా మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. ఆ కల్తీ మద్యాన్ని తాగించడానికి గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగి బెల్ట్ షాపులు తెరుస్తున్నారు. లిక్కర్ షాపులకు అదనంగా పర్మిట్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో 3,396 ప్రైవేటు మద్యం దుకాణాలుంటే, వాటికి అనుబంధంగా దాదాపు 75 వేల బెల్ట్ దుకాణాలు నడుస్తున్నాయి. ఆ మద్యం దుకాణాలు, బెల్ట్ షాపుల్లో కల్తీ మద్యాన్ని బ్రాండెడ్ మద్యంగా విక్రయిస్తున్నారు. మద్యం నెట్‌వర్క్ అంతా టీడీపీ సిండికేట్ గుప్పిట్లో ఉండటంతో ఈ దందా అడ్డూ అదుపు లేకుండా సాగుతోంది.

**ప్రతి మూడు మద్యం బాటిళ్లలో ఒకటి కల్తీ**





టీడీపీ సిండికేట్ సాగిస్తున్న కల్తీ మద్యం విక్రయాలు చూస్తే ఆశ్చర్యం కలిగిస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024-25లో 4.26 కోట్ల ఐఎంఎల్ మద్యం కేసులు, 3.25 కోట్ల బీరు కేసులు విక్రయించారు. 4.26 కోట్ల ఐంఎల్ మద్యం కేసుల్లో 70 శాతం క్వార్టర్ బాటిళ్ల కేసులే ఉన్నాయి. అంటే 2.98 కోట్ల కేసుల్లో క్వార్టర్ బాటిళ్లే విక్రయించారు. ఒక్కో కేసులో 48 క్వార్టర్ బాటిళ్లు ఉంటాయి. ఈ లెక్కన 143 కోట్ల క్వార్టర్ బాటిళ్లు విక్రయించారు. దీన్నిబట్టి మొత్తం క్వార్టర్ బాటిళ్లలో మూడో వంతు కల్తీ మద్యం విక్రయించినట్లు అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో అమ్ముడవుతున్న ప్రతి మూడు మద్యం బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యమే. ఆ ప్రకారం దాదాపు 48 కోట్ల క్వార్టర్ బాటిళ్ల మేర కల్తీ మద్యాన్ని విక్రయించారు. ఒక్కో క్వార్టర్ బాటిల్‌ను రూ.110 చొప్పున విక్రయిస్తున్నారు. ఈ లెక్కన ఒక్క ఏడాదిలోనే రూ.5,280 కోట్ల విలువైన కల్తీ మద్యాన్ని తాగించి సొమ్ము చేసుకున్నారు.

**పవన్ కళ్యాణ్ స్పందించాలి**
ప్రశ్నిస్తానని పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో కూటమి పాలనలో యథేచ్ఛగా సాగుతున్న కల్తీ మద్యం విక్రయాలపై స్పందించాలి. టీడీపీ హయాంలో సుగాలి ప్రీతి హత్య జరిగితే వైయస్సార్సీపీ హయాంలో జరిగినట్టు విష ప్రచారం చేసి రాజకీయంగా వాడుకున్నాడు. 34 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారంటూ ఆయన చేసిన ప్రచారం కూడా పచ్చి అబద్ధమని అసెంబ్లీలో కూటమి ప్రభుత్వమే స్పష్టం చేసింది. లేనివాటిని ప్రశ్నించిన పవన్ కళ్యాణ్.. కళ్ల ముందు కల్తీ మద్యం దందా సాగిస్తూ లక్షల మంది ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదు? వైయస్సార్సీపీ హయాంలో కల్తీ మద్యం విక్రయాలంటూ కూటమి నాయకులు విషం చిమ్మారు. కానీ కల్తీ లిక్కర్ తాగి ఒక్క మరణం కూడా సంభవించలేదని ఎన్‌సీఆర్‌బీ రిపోర్టులో స్పష్టం చేసింది. దీనిగురించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే సోషల్ మీడియా యాక్టివిస్టుల మీద అక్రమ కేసులు నమోదు చేయడమే కాకుండా సోషల్ మీడియాకి అడ్డుకట్ట వేయాలన్న దుర్బుద్ధితో మంత్రుల కమిటీ వేశారు. వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బురదజల్లిన కూటమి నాయకులు, ఇప్పుడు వారు అధికారంలోకి రాగానే వైయస్సార్సీపీ నాయకులు నిజాలు మాట్లాడుతుంటే ఓర్వలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి కల్తీ మద్యం సరఫరా రాకెట్‌కి అడ్డుకట్ట వేయాలి. ప్రతిపక్షంపై దుష్ప్రచారం చేయడం మాని ప్రజల ప్రాణాలను కాపాడాలి. విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన బెల్ట్ షాపులను తక్షణం మూసేయాలి.

# ఆపరేషన్ కొండాపూర్
# 3,600 కోట్ల స్థలాలకు రక్షణ

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, కబ్జాలకు గురైన భూములను రక్షించే ప్రక్రియను హైడ్రా విజయవంతంగా చేస్తోంది. హైడ్రా అధికారులు చేపడుతున్న కఠిన చర్యలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్‌లో ఏకంగా రూ.3,600 కోట్ల విలువైన 36 ఎకరాలను హైడ్రా అధికారులు రక్షించారు. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు 'హైడ్రా' సంస్థ భారీ ఎత్తున కూల్చివేతల ఆపరేషన్ చేపట్టింది. ఈ కూల్చివేతలు కేవలం ప్రభుత్వ ఆస్తిని రక్షించడం మాత్రమే కాకుండా, భూ కబ్జాదారులకు బలమైన హెచ్చరికగా నిలిచాయి. ఆర్టీఏ కార్యాలయం పక్కనే ఉన్న భిక్షపతి నగర్ ఏరియాలో ఆపరేషన్ కొండాపూర్ హైడ్రా చేపట్టింది. సర్వే నంబర్ 59లో ఉన్న ఈ 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో కొంతమంది వ్యక్తులు ఆక్రమించారు. తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. వ్యాపార కార్యకలాపాలు చేపట్టారు. దీనిపై హైడ్రాకు అనేక ఫిర్యాదులు వచ్చారు. ఈ ఫిర్యాదులతో కదలిన అధికారులు చర్యలకు ఉపక్రమించారు. పకడ్బందీగా ఆక్రమణలు తొలగించారు. దీనిపై హైకోర్టులో కేసు నడుస్తోంది. అయితే ఈ విచారణలో భాగంగా ఆక్రమణలు తొలగించాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు హైడ్రా సిబ్బంది ఈ ఆక్రమణల తొలగింపును అత్యంత పకడ్బందీగా చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు, ఆ ప్రాంతంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారుపూర్తి బందోబస్తుతో ఆపరేషన్ చేపట్టిన అధికారులు ఆ ప్రాంతంలోకి ఎవరినీ అనుమతించలేదు. దాదాపు రెండు కిలోమీటర్ల పరిధిలో కారిడార్లు ఏర్పాటు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లను తొలగించారు. అది ప్రభుత్వ భూమి అని చెప్పే బోర్డులు ఏర్పాటు చేశారు. చుట్టూ కంచెను ఏర్పాటు చేశారు.



**రూ. 3,600 కోట్ల విలువైన భూమి కబ్జా వెనుక ఆంతర్యం**
కొండాపూర్ ప్రాంతం హైదరాబాద్ నగరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, అత్యంత విలువైన స్థిరాస్తి మార్కెట్‌లలో ఒకటి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, సర్వే నంబర్ 59లోని ఈ 36 ఎకరాల ప్రభుత్వ భూమి విలువ దాదాపు రూ. 3,600 కోట్లు ఉంటుందని అంచనా. హైడ్రా చేపట్టిన ఈ ఆక్రమణల తొలగింపులో మరో కోణం వెలుగు చూసింది. తమ భూములు గత 60 ఏళ్లుగా తమ అధీనంలోనే ఉన్నాయని కొంతమంది రైతులు చెబుతున్నారు. భూమిని ఆక్రమించుకున్న కొందరు వ్యక్తులు, వ్యాపారం చేసుకుంటున్న వారు, తాత్కాలిక షెడ్లు వేసుకున్న వారు కాకుండా, ఈ భూమిపై తమకు హక్కు ఉందని రైతులు చెబుతున్నారు. అధికారులు హైకోర్టు తీర్పు మేరకు చర్యలు చేపట్టినప్పటికీ, రైతుల 60 ఏళ్ల అధీనంపై ఉన్న వాదన చట్టపరమైన సవాళ్లకు దారి తీసే అవకాశం ఉంది. అయితే, ఈ ఆక్రమణ తొలగింపు చర్య హైకోర్టు ఆదేశాల మేరకు జరగడంతో, ప్రభుత్వపరంగా పాలనాపరమైన చర్యలు వేగంగా పూర్తయ్యాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో భూ వివాదాల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకు హైడ్రాను పటిష్టం చేసింది. ఎన్ని వివాదాలు, సమస్యలు వచ్చినా ముందుకెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

## ఘనంగా దుర్గాదేవి నిమజ్జనోత్సవ కార్యక్రమం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** శరన్నవరాత్రుల సందర్భంగా పొందూరు మండలం రెడ్డిపేట గ్రామంలో తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న అమ్మవారి విగ్రహ నిమజ్జనోత్సవం వైభవంగా జరిగింది. పురోహితుల వేద మంత్రాలతో అమ్మవారికి తొమ్మిది రోజుల పాటు శాస్త్రోక్తంగా కుంకుమ పూజలు,యజ్ఞాలు ,హోమాలునిర్వహించారు. అనంతరం మేళ తాళాలు ,డప్పు వాయిద్యాల మధ్య ఘనంగా అమ్మవారి నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా నిశాంత్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు



**రాయచోటి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్ గా నిశాంత్ కుమార్ గారు బాధ్యతలు చేపట్టడంతో నేడు కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బండకింద మనోహర్, పాలకుంట శ్రీనివాసులు, సత్యాల రామకృష్ణ, జి.వెంకటరమణ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వీరభద్రుని హుండీ ఆదాయం రూ.2299430/-లు



**రాయచోటి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి)** శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు పర్మినెంట్ హుండీ లు పహాణి కార్యక్రమం 01.07.2025 వ తేది నుండి 04.10.2025 వరకు అనగా 95 రోజులకు గాను శ్రీ వీరభద్రస్వామి వారి హుండీ ఆదాయం రూ.1683610/-లు, శ్రీ భద్రకాళీ అమ్మవారి హుండీ ఆదాయం రూ.288310/-లు, శ్రీ విగ్నేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ.83160/-లు, శ్రీ అఘోరాలింగేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ.69750/-లు శ్రీ సుబ్రమణ్య స్వామి, కాలభైరవ స్వామి, శ్రీ నవగ్రహ మండపం హుండీ ఆదాయం రూ.48470/-లు మొత్తం రూ.2173300/-లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రాయచోటి బ్రాంచ్ నందు జమ చేయడమైనది. మరియు అన్నదానం హుండీ ఆదాయం రూ.126130/-లు మొత్తం అన్నదానం అకౌంట్ నందు జమ చేయడమైనది. మొత్తం హుండీ ఆదాయం రూ.2299430/- లు ఆదాయం వచ్చినది.బంగారు 43 గ్రాముల, 063 మిల్లి గ్రాములు , వెండి 1కేజీల 870 గ్రాములు. వచ్చినది. ఈ హుండీ కౌంటింగ్ కార్యక్రమం శ్రీ సి. విశ్వనాథ్, జిల్లా దేవదాయశాఖ అధికారి గారి పర్యవేక్షణలో జరిగినది. ఈ కౌంటింగ్ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీ డి.వి.రమణారెడ్డి గారు మరియు బ్యాంకు సిబ్బంది , పోలీస్ సిబ్బంది గారు ఆలయ సిబ్బంది అర్చకులు పాల్గొన్నట్లు తెలియజేసినారు.

## ఆమెరికా గన్ కల్చర్‌కు హైదరాబాద్‌కు చెందిన విద్యార్థి బలి

**హైదరాబాద్ :** ఆమెరికాలో పెరిగిపోతున్న గన్ కల్చర్ మరో అమాయకుడిని బలి తీసుకుంది. డల్లాస్‌లో నగరంలో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో హైదరాబాద్‌కు చెందిన ఓ విద్యార్థి మృతి చెందాడు. ఎల్బీ నగర్ పరిధిలోని బిఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బిడిఎస్ పూర్తి చేసి.. ఆ తర్వాత ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లాడు. అయితే నేటి తెల్లవారుజామున దుండగుడి కాల్పుల్లో అతను కన్నుమూశాడు. కాల్పులకు పాల్పడింది ఓ నల్ల జాతీయుడని సమాచారం. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం స్పందించాల్సి ఉంది.

## రేవంత్ రెడ్డి పక్కా దొంగనే.. నిప్పులు చెరిగిన హైడ్రా బాధితులు

**హైదరాబాద్ :** హైదరాబాద్ వాసులకు హైడ్రా కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా.. అర్ధరాత్రి వేళ బస్తీలపై హైడ్రా బుల్డోజర్లు విరుచుకు పడుతున్నాయి. నిరుపేదల గుడిసెలను, రేకుల ఇండ్లను నేలమట్టం చేస్తూ.. వారి కడుపును కొడుతున్నారు హైడ్రా అధికారులు. మొన్న బతుకమ్మ పండుగ మొదటి రోజే గాజుల రామారంలో కూల్చివేతలు చేపట్టి పేదలకు నిలువ నీడ లేకుండా చేసిన హైడ్రా సిబ్బంది.. నేడు దసరా పండుగ తెల్లారే కొండాపూర్‌లో నిరుపేదలకు చెందిన పలు నిర్మాణాలను తొలగించారు.కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. శనివారం తెల్లవారుజామునే బుల్డోజర్లు, ప్రొక్లైన ర్లతో వచ్చిన అధికారులు భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు.ఈ సందర్భంగా బాధిత మహిళలు సీఎం రేవంత్ రెడ్డితో పాటు హైడ్రా అధికారులపై నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి దొంగ కాబట్టే చీకట్ల వచ్చి ఇండ్లు కూలగొట్టిండు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరా గాంధీ ఇచ్చిన భూములు కాంగ్రెస్ ప్రభుత్వమే లాక్కుంటుంది. రేవంత్ రెడ్డి పక్కా దొంగ కాబట్టే.. తెల్లవారుజామున 4 గంటలకు మా ఇండ్లపైకి హైడ్రా బుల్డోజర్లను

# మీ సహకారం మరువలేనిది

**ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్**
**కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్**
**జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ**



**రాయచోటి అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా ఎస్పీగా 14 నెలలపాటు సేవలందించి, బదిలీపై కృష్ణా జిల్లా ఎస్పీగా వెళ్లిన శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారికి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.బదిలీపై వెళ్లిన ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి దంపతులకు, జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్ గారు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో.. శనివారం రాయచోటి పట్టణంలోని చిత్తూరు రోడ్డులో గల సుధా పంక్షన్ హాల్ లో అధికారులు, సిబ్బంది, ఘన సన్మానం ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరై, ఎస్పీ గారి సేవలను కొనియాడారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్ గారు మాట్లాడుతూ.. ఎస్పీ గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కలెక్టర్ గారు ప్రత్యేక సందేశాన్ని అందించారు: "విద్యాసాగర్ నాయుడు గారు, నేను గతంలో పార్వతీపురం మన్యం జిల్లాలో కలిసి పనిచేశాం. నేను జిల్లా కలెక్టర్ గా, ఆయన ఎస్పీగా అక్కడి గిరిజన ప్రజలకు సేవలు అందించే భాగ్యం మాకు దక్కింది. మన్యం ప్రాంతంలో ఉన్న అనేక సంక్లిష్ట సమస్యలను, సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొని, సామాజిక, ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా శాంతిభద్రతలను కాపాడటంలో ఎస్పీ గారి పాత్ర ఎంతో కీలకం. ఎస్పీ గారి విధి నిర్వహణలో నాకు బాగా నచ్చిన విషయం... ఆయనకున్న నిబద్ధత, నిజాయితీ మరియు ప్రజల పట్ల ఆయన చూపించే మానవత్వం. కఠినమైన వృత్తిలోనూ అద్భుతమైన సమతుల్యత పాటిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో రాజీపడకుండానే స్థానిక ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఆయన ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గారికి మరియు వారి కుటుంబ సభ్యులకు నా తరపున మరియు జిల్లా యంత్రాంగం తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు""అందరి సహకారం మరువలేనిది, నూతన ఎస్పీకి కూడా ఇదే సహకారం అందించండి" ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ."శాంతిభద్రతల పరిరక్షణ, సిబ్బంది సంక్షేమం నా లక్ష్యం" నూతన ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఈ కార్యక్రమంలో నూతన ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు మాట్లాడుతూ.. నేను పాడేరు ఏఎస్పీ గా పనిచేస్తున్నప్పుడు, ఎస్పీ గారు చింతపల్లి ఏఎస్పీ గా విధులు నిర్వర్తిస్తూ మావోయిస్టులను కట్టడి చేయడంలో కీలక పాత్ర వహించారని, ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి సేవలు జిల్లాకు ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. "జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, పోలీసు శాఖ సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తాను" అన్నారు.ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు మాట్లాడుతూ...."గత 14 నెలలలో నేరాల నియంత్రణ, పిల్లలపై నేరాలను అరికట్టడం, మహిళల కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాం. ప్రజలకు మంచి సేవలు అందించాం. విజయవాడ వరదల్లో నాతో పాటు ఉంటూ.. అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగం వరద బాధితులకు విశేషమైన సేవలు అందించారని, ప్రతి కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఇచ్చిన సహకారం మరువలేనిది. నూతన ఎస్పీ గారికి కూడా ఇదే సహకారం అందించాలి" అన్నారు. మీడియా సోదరులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి సతీమణి శ్రీమతి భవ్య గారు మాట్లాడుతూ.. జిల్లా ప్రజల ఆశీస్సులు, పోలీసుల శుభాశీస్సులు మాకు, మా కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.అనంతరం నూతన ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు, ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి దంపతులను శాలువాతో సత్కరించి, మెమొంటో అందజేశారు. అదనపు ఎస్పీ శ్రీ.యం. వెంకటాద్రి గారు, డిఎస్పీ లు, పలువురు పోలీసు అధికారులు సిబ్బంది, స్తానిక తెలుగుదేశం నాయకులు, డాక్టర్ శ్రీ , మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు, జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ సాయి లోకేష్ గారు. వారి సేవల గురించి మాట్లాడి, ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో.. జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ యం. వెంకటాద్రి గారు, డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు, జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ సాయి లోకేష్ గారు. రాయచోటి డిఎస్పీ శ్రీ యం.ఆర్. కృష్ణమోహన్ గారు, మదనపల్లి డిఎస్పీ శ్రీ ఎస్.మహేంద్ర గారు, ఏఆర్ డిఎస్పీ శ్రీ యం. శ్రీనివాసులు గారు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది, హెూంగార్డులు, స్తానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి

జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్ల చేతుల మీదుగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం



**మదనపల్లి, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఆటోడ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.శనివారం పుంగనూరు రోడ్డు,పాత ఆర్టీవో కార్యాలయం వద్ద గల కెఎంఆర్ కళ్యాణ మండపం నందు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంతో ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేశాయన్నారు.అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లను అన్నివిధాలా ఆదుకుంటామని ప్రతి ఏడాది ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో భాగంగా అర్హులైన ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటామన్నారు.అందులో భాగంగా తొలి ఏడాది ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని శనివారం రాష్ట్రవ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభించి,ఆటో డ్రైవర్ల జీవితాల్లో వెలుగులు నింపడం జరిగిందన్నారు.అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు పారదర్శకంగా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అధికారులు అందజేస్తున్నారన్నారు .ప్రజా ప్రతినిధుల సహకారంతో జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రతి ఒక్క ఆటో డ్రైవరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.చివరగా టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినప్పటికీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేన్నారు.సూపర్ సిక్స్ హామీల లేని సంక్షేమ పథకాలను సైతం అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఇతర మంత్రులతో కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు.ఇందులో భాగంగా నియోజకవర్గంలో 8836 మంది ఆటో రిక్షా,మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు రూ.13,25,40,000 చెక్కును ఆటోవాలాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె ఆర్టీఓ అశోక్ ప్రతాప్ రావు,మునిసిపల్ కమిషనర్ ప్రమీల, మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముసలికుంట నాగయ్య,ఎస్.ఏ.మస్తాన్,నవీన్ చౌదరి, మండిపల్లి మధుసూదన్ రెడ్డి,జెసిబి వేణు,ఆటో యూనియన్ నాయకులు రెడ్డి బాషా,శ్రీరాములు,ఖాదర్ బాషా,సహదేవ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు మరియు పట్టణాల ప్రజా రవాణా వ్యవస్థలో ఆటో డ్రైవర్ల పాత్ర కీలకం

విద్యార్థి దశలో ఆటో డ్రైవర్లతో ఏర్పడిన భావోద్వేగ బంధం మరిచిపోలేను

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ఎన్డీఏ మేనిఫెస్టోలో లేనప్పటికీ ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది

మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష



**మదనపల్లి, అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** గ్రామాలు మరియు పట్టణాల ప్రజా రవాణా వ్యవస్థలో ఆటో డ్రైవర్ల పాత్ర కీలకమని విద్యార్థి దశలో ఆటో డ్రైవర్లతో ఏర్పడిన భావోద్వేగ బంధాన్ని మరిచిపోలేనని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం మదనపల్లె లోని కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు 15వేల రూపాయల ఆర్థిక సాయం అందించడంలో భాగస్వామి కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. పశ్చిమ దేశాలలో బస్సులు మెట్రో ట్రైన్ లాంటి ప్రజా రవాణా వ్యవస్థ ఎక్కువగా ఉపయోగంలో ఉంటుందని భారత దేశంలో జనాభా ఎక్కువగా ఉండటం వలన ప్రజా రవాణా సరిపోదన్నారు. అందువల్లే ఆటోలు క్యాబ్ ల అవసరం చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. పట్టణాలలో సేవలందించడమే కాకుండా గ్రామాలను పట్టణాలను కలిపే కీలకమైన పాత్రను ఆటో డ్రైవర్లు పోషిస్తున్నారని పేర్కొన్నారు. తాను సివిల్ సర్వీసెస్ పరీక్షకు ప్రిపేర్ అయ్యేటప్పుడు మరియు ఇంటర్వ్యూకి వెళ్లేటప్పుడు ఆటో డ్రైవర్ల ద్వారా తీసుకున్న సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. విద్యార్థిగా ఉన్న సమయంలో ఎంతోమంది ఆటో డ్రైవర్లతో భావోద్వేగమైన సంబంధాలు తనకు ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్వ్యూ కి వెళ్లే సమయంలో ఆటోలో వెళుతుండగా తన ఆందోళనను ఆటో డ్రైవర్ గుర్తించి ఇంటర్వ్యూ బాగా జరుగుతుంది సార్ అని చెప్పి మానసికంగా ధైర్యాన్ని ఇచ్చిన ఆటో డ్రైవర్ను మరచిపోలేనన్నారు. ఆటో డ్రైవర్లకు ఈరోజు అందించే 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబాల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నామని, జీఎస్టీ 2.0 ద్వారా ఆటో డ్రైవర్లకు ఆటో మెయింటెనెన్స్ ఖర్చు తగ్గిందని తెలిపారు. అన్నమయ్య జిల్లావ్యాప్తంగా మొత్తం 8835 లబ్ధిదారులకు 13.25 కోట్ల రూపాయల నగదు జమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం మాత్రమే ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు. గతంలో పేదలందరికీ ఇళ్ల పథకంలో కేవలం కేంద్ర ప్రభుత్వం అందించే సహాయాన్ని మాత్రమే ప్రజలకు ఇచ్చే వారిని ప్రస్తుత ఎన్ డి ఏ ప్రభుత్వం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయన్నారు. ఈరోజు అమలు చేస్తున్న ఆటో డ్రైవర్ల సేవలో పథకం సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో లేదని అయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. నారా లోకేష్ గారు విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేశారని ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఏ చిన్న సమస్య లేకుండా మెగా డీఎస్సీ ని పూర్తి చేశారన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ... ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆటోడ్రైవర్లకు 15వేల రూపాయల నగదును నందివడం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని వారి ఆత్మగౌరవాన్ని పెంచడం అన్నారు. లబ్ధిదారులకు సమస్య ఉంటే వారి సమస్యను రవాణా శాఖ దృష్టికి తీసుకురావచ్చున్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల రవాణా శాఖ అధికారులు మరియు సిబ్బంది మదనపల్లి నియోజకవర్గ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని మోసం చేసిన డీఈఓ సుబ్రహ్మణ్యం ను వెంటనే విధుల నుంచి తొలగించాలి

అన్నమయ్య జిల్లా డీఈవో సుబ్రహ్మణ్యం తిరిగేది వైట్ బోర్డు వాహనం బిల్లులు మాత్రం ఎల్లో బోర్డు వాహనం కి సంబంధించినవి




**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాష్ట్ర ప్రభుత్వాన్ని మోసం చేస్తూ తప్పుడు బిల్లులు క్లైమ్ చేస్తూ చలామణి అవుతున్న అన్నమయ్య జిల్లా డీఈవో సుబ్రహ్మణ్యం ను వెంటనే విధుల నుండి తొలగించి, క్రిమినల్ మరియు చీటింగ్ కేసులు నమోదు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల లవకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా డీఈవోగా సుబ్రహ్మణ్యం గారు బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి సొంత (వైట్ బోర్డు) వాహనంలో తిరుగుతూ ఎల్లో బోర్డు వాహనానికి బిల్లులు క్లెయిమ్ చేస్తున్నారన్నారు. ఇలా ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించే విధంగా వేలకు వేల రూపాయలు క్లైమ్ చేసుకుంటూ ప్రభుత్వ ఖజానా కి అన్యాయం చేస్తున్నారన్నారు. ఒక జిల్లా అధికారి జిల్లాలో ఉన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లకు మార్గనిర్దేశకులుగా ఉండాల్సినటువంటి వ్యక్తినే ఈ విధంగా చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇంక కిందిస్థాయి ఉద్యోగులకు ఏ విధంగా సూచనలు సలహాలు చేస్తారు. ఈ విధంగానే కమీషన్లు ఇచ్చిన వారికి ప్రమోషన్లు, డిప్యూటేషన్లు, లు ఇస్తున్నట్లు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు జిల్లా కలెక్టర్ అయిన నిశాంత్ కుమార్ గారు వెంటనే స్పందించి అన్నమయ్య జిల్లా డీఈవో ను వెంటనే విధులు నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## వాహన మిత్ర కార్యక్రమంలో కాటంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి..




**ఉదయగిరి అక్టోబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రమైన ఉదయగిరి లో వాహన మిత్ర కార్యక్రమం ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది వాహన మిత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రుణ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పాల్గొనడం జరిగింది కాటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని శాలువాతోఘనంగా సన్మానించారు తదనంతరం మట్ల లక్ష్మయ్య మాట్లాడుతూ మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి పట్ల రామయ్య మట్ల లక్ష్మయ్య ఘనంగా సన్మానించారు తదనంతరం మట్ల లక్ష్మయ్య మాట్లాడుతూ 1406 మంది డ్రైవర్లకు రెండు కోట్ల 10 లక్షల 90 వేల రూపాయలు కోటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని అందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్న కృషి ఎంతో ఉందని మట్ల లక్ష్మయ్య అన్నారు ఉదయగిరి నియోజకవర్గ ప్రజల క్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకులు ఉదయగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే కాకల సురేష్ అని మట్ల లక్ష్మయ్య కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి వాహన మిత్ర పథకం ఆటో డ్రైవర్లకు వరం మండిపల్లి






**రాయచోటి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటిలో శనివారం రాష్ట్ర క్రీడలు మరియు రవాణా శాఖల మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలతో వాహన మిత్ర పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు మండపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. మొత్తం 436 కోట్లు ఖర్చు చేసి అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని హామీ ఇచ్చారు.అర్హత లేని వారు నిరాశ చెందవద్దని సూచిస్తూ, ప్రజలతో ఎల్లప్పుడూ చంద్రన్న ప్రభుత్వం ఉంటుందని అన్నారు. రాయచోటి నియోజకవర్గంలో 1875 మంది లబ్ధిదారులు ఎంపిక అయ్యారని, ఇంకా అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రవి, టిడిపి నాయకులు మరియు కూటమి నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సేవలో పథకం పీలేరు లో చెక్కుల పంపిణీ




**పీలేరు అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం కింద అర్హులైన ఆటో రిక్షా/మాక్సి క్యాబ్/మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో ఏడాదికి రూ.15,000 చొప్పున జమ చేయడం జరుగుతుందని, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.శనివారం పీలేరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో జరిగిన భారీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆటో డ్రైవర్లకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దసరా కానుకగా ఈ పథకం అమలులోకి వచ్చిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2,90,234 మంది డ్రైవర్లు లబ్ధి పొందుతారని, దీని కోసం ప్రభుత్వ ఖజానా నుండి ఏడాదికి రూ.435.35 కోట్లు వెచ్చిస్తున్నట్టు పేర్కొన్నారు."చెమటోడ్చి కష్టపడే కార్మికులను ప్రభుత్వం ఆదుకోవడం అభినందనీయం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదు" అని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.


# ఏ పి సి సి చీఫ్ వైయస్ షర్మిల పిలుపు మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణే నిజమైన దేశసేవ

- ఇర్ఫాన్ భాష

**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 4** ప్రొద్దుటూరు మండలం, గోపవరం పంచాయతీ, భగత్‌సింగ్ కాలనీలో శనివారం ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం జరిగింది. షర్మిల పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణే నిజమైన దేశసేవ. ఓటు హక్కు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ఓటు చోరీలు దేశానికి ప్రమాదం. రాజ్యాంగాన్ని రక్షించడం అంటే ప్రజల హక్కులను కాపాడటమే అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఓటు దొంగ గద్దె దిగు అనే నినాదాలతో ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో ఓటు చోరీలపై అవగాహన కల్పించారు. ప్రజల నుంచి సంతకాలు సేకరించి, ఎన్నికల వ్యవస్థలో అక్రమాలను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రేరేపించారు. కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ గతంలో ఓటు చోరీలపై కఠిన వ్యాఖ్యలు చేసి, ఎన్నికల వ్యవస్థలో అక్రమాలను అరికట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ కాలనీలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల చేత నీరాజనాలు పొందారు. ప్రజాస్వామ్యం నిలబెట్టడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని స్పష్టం చేశారు. భగత్‌సింగ్ కలలు కన్న సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ విలువలను నిలబెట్టే శక్తి కాంగ్రెస్ పార్టీదేనని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ అప్పపోగుల ఎల్లయ్య, నాయకులు మౌలాలి, ఖలందర్, గౌస్, చెన్నూరు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.




# ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 4** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా గాంధీ రోడ్డు లోని గాంధీజీ విగ్రహం నుండి మున్సిపల్ కార్యాలయానికి ర్యాలీగా ఆయన ఆటో డ్రైవర్ల తో కలిసి చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ఇచ్చినట్టు అమలు చేస్తున్న క్రమంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు వల్ల తమ ఉపాధిని కోల్పోతున్న ఆటో డ్రైవర్ల పరిస్థితిని గమనించిన సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి సంవత్సరం 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని వివరించారు. గత సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిన వైసీపీ పాలనకు చరమగీతం పాడి టిడిపి జనసేన బిజెపిల కూటమికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు ఓటమి ప్రభుత్వానికి గద్దెనెక్కించిన సంగతి తెలుసన్నారు. ఆ ఎన్నికలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశారన్నారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభంతో ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్ల పరిస్థితిని గమనించిన సీఎం చంద్రబాబు వారికి అండగా నిలవాలని నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రతి ఆటో డ్రైవర్ కు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం వారికి ఊరట కలిగిస్తుంది అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం ద్వారా 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు 436 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రధానంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 1561 మంది ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. గత వైసిపి పాలనలో ఆటో డ్రైవర్లకు పదివేల రూపాయలతో ఆర్థిక సహాయం అందించి మరోపక్క 20 వేల రూపాయల టాక్స్ లు వసూలు చేసిందని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్ల కోసం 260 కోట్లు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వం 436 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రతిరోజు వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో డ్రైవర్ల కు అండగా నిలవాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గతంలో గుంతల రోడ్లు పోలీసుల కేసులు ఒకవైపు వైసీపీ నేతల బెదిరింపులు దౌర్జన్యాలతో ఆటోడ్రైవర్లు పడరాన్ని పాట్లు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 1400 కోట్లతో గుంతల రహదారులకు మరమ్మత్తులు పూర్తి చేసిందన్నారు. ఇంకనూ ఎక్కడైనా గుంతల రోడ్లు ఉంటే సంబంధిత నెంబర్ కు సమాచారం అందిస్తే వారం లోగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు చెప్పినవి చెప్పినట్టుగా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు అలాగే ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ జీఎస్టీ ని ప్రకటించి అన్ని రంగాల వారికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చిందన్నారు. ప్రతి రంగంలో సూపర్ జీఎస్టీ వల్ల ధరలు తగ్గాయన్నారు. రైతులకు వ్యాపారులకు పరిశ్రమ లు తదితరవాటి అన్నిటికీ సూపర్ జీఎస్టీతో ప్రయోజనం చేకూరిందన్నారు. ప్రజలకు ఇలాంటి మంచి పనులు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆటో డ్రైవర్లకు మెగా చిక్కులు ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిత్త రవిచంద్రా రెడ్డి, అధికారులు ఓబులమ్మ, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి టిడిపి నాయకులు వివిఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, నల్ల బోతుల నాగరాజు, టౌన్ బ్యాంకు అధ్యక్షులు బొగ్గుల సుబ్బారెడ్డి, లింగాపురం సొసైటీ అధ్యక్షులు నాగముని రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్రరావు, జనసేన నాయకులు ఎస్ జిలాని, సుంకర మురళీ, మంచి శివకుమార్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలు జరుగుతున్న కుదేరు మండలంమరుట్ల గ్రామ ప్రజలు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** కుదేరు మండలం మరుట్ల 3 వ కాలని లో దసరా పండుగ ను సందర్భంగా ఈశ్వరమ్మ ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్థులు సహకారం తో శ్రీ శ్రీ శ్రీ ఈశ్వరమ్మ దేవి ఆలయంలో పూజలు నిర్వహించారు.గ్రామ పురవీధుల్లో ఊరేగించారు .గ్రామంలో మహిళలు పిల్లలు కలిషాలతో ఊరేగింపులో పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ కుమార్ పరిశీలించరు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి మండలము నందు పామిడి గ్రామ పంచాయతీ నందలి నాయీ బ్రాహ్మణ కాలనీ నందు రూ.61,640/అంచనా వ్యయంతో జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా చేపడుతున్న మ్యాజిక్ డ్రైన్ నిర్మాణమును మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం డైరెక్టర్ శ్రీ షణ్ముఖ కుమార్ పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమము నందు దోమ పిడి డివిఇఓ ఎంపీడీవో తేజోష్ణ.ఏపీఓ ఇ సి టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొనడం జరిగినది

## కడపలో ఆటో డ్రైవర్ సేవలో పథకం ఘన ప్రారంభం




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 4** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లకు ప్రతి ఒక్కరికీ 15,000 ఆర్థిక సహాయం అందించే ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కడప నగరంలోని అప్సర సర్కిల్ నుండి వైయస్సార్ ఆడిటోరియం వరకు భారీ ర్యాలీగా వెళ్లి అనంతరం వైయస్సార్ ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, పార్టీ కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, జిల్లా కూటమి నాయకులు పాల్గొన్నారు. కడప నియోజకవర్గంలోని కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అలాగే ఆటో, క్యాబ్ మరియు టాక్సీ డ్రైవర్ సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై, పథకం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకట సుబ్బారెడ్డి, జనసేన నాయకులు విశ్వనాథ్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి,కడప నగర అధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్,ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ,తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ సేవా పథకం ద్వారా లబ్ధి పొందిన ఆటో డ్రైవర్లు భారీ గా ర్యాలీ.

వారిని అభినందించిన.రితేష్ రెడ్డి



**గోపవరం అక్టోబర్ 4( ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడుఆటో డ్రైవర్ల సేవ పథకం కార్యక్రమంలో భాగంగా బద్వేల్లో మైదుకూరు రోడ్డు టి టి డి కళ్యాణ మండపం వద్ద నుండి ఆటో ర్యాలీలోపాల్గొన్నబద్వేలునియోజకవర్గ.తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి. ఆటో డ్రైవర్ సేవా పథకం ద్వారా ఒక్కొక్క ఆటో డ్రైవర్ ఖాతాలో 15000 జమ కావడంతో ఆటో డ్రైవర్లు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తు భారీగా ఆటోలతోర్యాలీచేయడంజరిగింది.ర్యాలీ అనంతరం బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రితేష్ రెడ్డి ఆటో డ్రైవర్లు సమస్యలపై మాట్లాడుతూ ఫిట్నెస్ సర్టిఫికెట్ల కోసం కడపకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి వచ్చింది ,ఈ సమస్యను మన ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి బద్వేల్ లోనే ఆర్టీవో ఆఫీసు నందు సేవలు కొనసాగేలాగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.రితేష్ రెడ్డి తో పాటు బిజెపి పార్లమెంటు సభ్యుడు బొమ్మన సుబ్బరాయుడు మరియు బిజెపి జనసేన నాయకులు. బద్వేలు ఆర్డివో అన్ని మండలాల తహసిల్దార్ మరియు రవాణా. పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## గడ్డపల్లి గ్రామ పంచాయతీలో ఆదికర్మ యోగ అభయాన్ కార్యక్రమం..

డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 3** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గడ్డపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సూంట్రూ శారద, గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశము నందు ఆదికర్మ యోగ అభయాన్ కార్యక్రమ కు సంబంధించి గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి, అదేవిధంగా అక్కడున్న ప్రజలు జీవనోపాదులు పెంపొందించటకు తీసుకుని చర్యలు గురించి మరియు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువతకు నైపుణ్యత పెంపొందించుటకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వాటన్నిటిని ట్రాన్సిట్ వాక్ సర్వే ద్వారా గుర్తించి గ్రామసభ సమావేశంలో తెలియజేయడం జరిగిందని డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలందరూ చేతులెత్తి ఆమోదించిన తీర్మానం చేయడమైనది అని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సూపర్ జి.ఎస్ టి- సూపర్ సేవింగ్ కార్యక్రమం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడమైనది డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ఐదుగురు వృద్ధులను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ...

ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి




**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 4** పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొన్నారు. అనంతరం ఆమె చేతుల మీద భక్తులకు ఆమె స్వయంగా వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తన వంతు సహాయం క్రింద పదివేల రూపాయలను అన్నదాన కార్యక్రమానికి ఇవ్వడం జరిగిందని కమిటీ సభ్యులు తెలియజేశారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల నుంచి సుమారు రెండు వేల మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించాలని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జె శివారెడ్డి గౌడ్ ని పరామర్శించిన వైఎస్ఆర్సిపి నాయకులు



**నందవరం ప్రజా జ్యోతి (అక్టోబర్ 04):** మండలం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సందర్భంగా, ఆయనను వారి నివాసంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్, జిల్లా మేధావుల ఫోరం కార్యవర్గ సభ్యులు అగ్రహారం నాగిరెడ్డి, జిల్లా చేనేత అధ్యక్షులు యం. కె. శివ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, పట్టణ ఉపాధ్యక్షులు బి. బజారి రెడ్డి, గోనెగండ్ల మండల యూత్ అధ్యక్షులు జహంగీర్, 29వ వార్డు ఇన్‌చార్జ్ పామయ్య లు పరామర్శించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు శివారెడ్డి గౌడ్ త్వరలోనే పూర్తిగా కోలుకోవాలని, ఆయన ఆరోగ్యముగా తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుక



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ 4** కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం లో జరిగిన ఆటో డ్రైవర్ సమావేశంలో బొరగం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలలో సూపర్ హిట్ చేసింది. సీఎం చంద్రబాబు, మంత్రి నారా. లోకేష్, సారాధ్యంలో ఆటో డ్రైవర్లకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమయ్యింది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్ కు పదిహేను వేల రూపాయలు చొప్పున దసరా పండుగరోజు అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది హిందుగాను సుమారు 435 కోట్లు ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది దేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్మికుల పక్షాన ఉంటూ వారి సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకుంది ఓటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వమని కార్మికుల పక్షపాతి చంద్రబాబు అని మరోసారి నిరూపితమైంది జగన్ 260 కోట్లు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వం 435 కోట్లు ఖర్చు చేస్తుంది అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం. శ్రీనివాసులు, తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు చిర్రి. బాలరాజు, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు అనపర్తి. వెంకటనారాయణ, రాష్ట్ర కార్యదర్శి శీలం.వెంకటేశ్వరరావు, పారేపల్లి. రామారావు, కరాటం. సాయి, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా రేఖగౌడ్

హర్షం వ్యక్తం చేసిన జనసేన మండల నాయకులు ఎల్లప్ప.



**నందవరం ప్రజా జ్యోతి (అక్టోబర్ 04):** జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి అందించిన సేవలను గుర్తించి పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఎమ్మిగనూరు ఇంచార్జీ రేఖగౌడ్ ను శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా ఎంపిక చేయడంపై నందవరం మండలం జనసేన నాయకులు ఎల్లప్ప హర్షం వ్యక్తం చేశారు. పూలమాల,శాలువలతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారుమాట్లాడుతూ దేశంలోనే రాయలసీమ ప్రాంతంలో కొలువైన శ్రీశైలం మల్లన్న పుణ్యక్షేత్రానికి ఎంతో ప్రత్యేకత ఉందని దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పాలక మండలిలో సభ్యురాలుగా నియమించడం అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మా నాయకురాలు రేఖగౌడ్ కు అందించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కోవిడ్ బాధిత పిల్లల సంక్షేమం తమ బాధ్యత అని చెప్పిన కలెక్టర్



**బాపట్ల అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అన్నలాగా ఉంటానని బాపట్ల జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు .శనివారం కలెక్టరేట్ న్యూ వీసీ హాల్‌లో ప్రధానమంత్రి కేర్ మిషన్ వాత్సల్య పథకం క్రింద ఆ పిల్లలతో కలెక్టర్ సమావేశమయ్యారు. జిల్లాలో మొత్తం 6 మంది పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయారని, వారి విద్యా సంక్షేమం పర్యవేక్షించే బాధ్యత కలెక్టర్‌గా తనదేనని ఆయన చెప్పారు.ఇకపై ప్రతి నెల మొదటి శనివారం ఆ పిల్లలతో తాను ముఖాముఖి సమావేశం అవుతానని కలెక్టర్ తెలిపారు. పిల్లలు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతన సలహా మండలి కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపికైన కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి





**శిరివెళ్ల అక్టోబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ళ మండలం బోయిలకుంట్ల గ్రామానికి చెందిన టిడిపి మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి ఏపీ కనీస వేతన సలహా మండలి కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపికయ్యారు.కనుగా ఈ సందర్భంగా ఆయనను కలిసిన టిడిపి నాయకులు నీటి సంఘం అధ్యక్షుడు కమతం లక్ష్మిరెడ్డి కమతం పుల్లారెడ్డి మాజీ సర్పంచ్ యూత్ లీడర్ ఎదుర్ల సూరి, సత్తార్ నాగిరెడ్డి డాక్టర్ మద్దిలేటి, హుస్సేన్,అప్ప పకీరయ్య, రామగురప్ప, బుగ్గన లింగమయ్య కార్యక్రమంలో కార్యకర్తలు జిక్కి రాజు,బాలన్న, ఓబులేసు అభినందించారు.

## వర్క్ బోర్డ్ సీఈవో ప్రొద్దుటూరు పర్యటన



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 4** వక్ఫ్ బోర్డు ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ అలీ శనివారం ఆయన ప్రొద్దుటూరు పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు భూములను ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కోట్ల రూపాయలు విలువచేసే భూములు వక్ఫ్ బోర్డుకు ఉన్నాయని వాటిని ఎవరు అన్యాక్రాంతం చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి, ఆక్రమణలు తొలగించేందుకు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. మంత్రి ఫరూక్, వక్ఫ్ బోర్డు చైర్మన్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరులో ఉన్న బోర్డు భూములను పరిశీలించేందుకు వచ్చామని ఇక్కడ చాలా భూములు ఆక్రమణకు గురైనట్లు గుర్తించినట్లు తెలిపారు. చట్టంలో ఎక్కడ ఈ భూములను విక్రయించేందుకు హక్కులు లేవని ఇలా ఎవరైనా చేసి ఉంటే చట్ట ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో కేసులు వేస్తామని ఆక్రమణలను తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు ఇన్స్పెక్టర్, బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్, ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.


## కరువు మండలం గా ప్రకటించాలి:

రైతు సంఘం డిమాండ్.



**ఏమ్మిగనూరు ప్రజా జ్యోతి (అక్టోబర్ 04):** అఖిలభారత్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ వీరేంద్ర గౌడ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మిగనూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అఖిలభారత రైతు కూలి సంఘం డిమాండ్ చేసింది. ఈసందర్బంగా అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం సత్తన్న, ఎస్ బాబు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలాన్ని అతిరుష్టి విపత్తుగా ప్రకటించుటకు గాను గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎమ్మిగనూరు లోని అన్ని గ్రామాల లో రైతులు వేసుకున్న అన్ని రకాల పంటలు, నీట మునిగి నష్టాలపాలు అయి ఉన్నారు. ప్రధాన పంటలు అయినా ప్రతి వేరుశనగ, ఉల్లి, ఆముదము, సద్ద, కొర్ర, పొద్దుతిరుగుడు, మిరప మరియు మొక్కజొన్న తదితర పంటలు అధిక వర్షాల వల్ల భారీగా నష్టం వాటిల్లింది రైతులు ఒక ఎకరానికి సుమారు 40 వేల రూపాయల నుండి 50 వేల రూపాయల దాకా పెట్టుబడి పెట్టుకొని సాగు చేసిన పంటలు అధిక వర్షాలకు పూర్తిగా పంటలు నాశనం అయ్యాయి. మండలాన్ని అతివృష్టి విపత్తు కరువు మండలంగా ప్రకటించి ప్రతి రైతుకు ఒక ఎకరానికి 40 వేలు రు..నుండి 50వేల రూపాయల వరకు నష్టపరిహారము అందే విధముగా చర్యలు తీసుకుని అహర్నిశలు కష్టపడి అప్పులు తెచ్చి శ్రమించి గంపెడు ఆశతో వ్యవసాయం చేస్తే వ్యవసాయం గిట్టుబాటు ధరలు లేక అప్పులు తీరక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ఎమ్మిగనూరు మండలాన్ని అతివృష్టి విపత్తు కరువు మండలముగా ప్రకటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలముని, గౌస్, చంద్ర,ఇసుపు తదితరులు పాల్గొన్నారు.

## సోమలగూడూరు 3వ పైలెట్ ప్రాజెక్టు ఎన్నిక రైతులకు ఆహ్వానం కల్పించిన తాసిల్దార్ కె.శ్రీనివాసులు




**నందవరం ప్రజా జ్యోతి (అక్టోబర్ 04)):** మండలం లో సోమలగూడూరు గ్రామంలో రీ సర్వే పైలట్ ప్రాజెక్టుగా 3వ విభాగం లో ఎన్నికైన సందర్భంగా గ్రామంలో రీ సర్వే సంబంధించిన ప్రక్రియ క్షేత్రస్థాయిలో,రైతులకు అవగాహన కల్పించిన తహాశీల్దార్ కె.శ్రీనివాసులు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులకు సంబంధించి భూ సమస్యలను రీ సర్వే ద్వారా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో బి. మహేష్, రీ సర్వే ఉప తహాశీల్దార్, మండల సర్వేయర్, గ్రామ పెద్దలు వెంకటరామి రెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్ర శేఖర్, శ్రీనివాస రెడ్డి, రామలింగ రెడ్డి, గ్రామ సర్వేయర్లు,గ్రామ రెవిన్యూ అధికారులు కొండన్న, తిప్పన్న, ప్రజలు పాల్గొన్నారు.

## అస్వస్థతతో చికిత్స పొందుతున్న చిన్నా భార్యకు ధైర్యం చెప్పిన ముదునూరి మురళీకృష్ణం రాజు



**కాకినాడ అక్టోబర్ 4 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన కిల్లాడి చిన్నగారి భార్య అస్వస్థతతో కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సీపీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు శనివారం హాస్పిటల్‌కి వెళ్లి ఆమెను పరామర్శించారు.వైద్యుల నుంచి ఆరోగ్య వివరాలు తెలుసుకుని మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నగారి కుటుంబానికి ధైర్యం చెప్పిన ఆయన, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## దసరా ఉత్సవాల్లో పటిష్ట బందోబస్తు కల్పించిన పోలీసు వ్యవస్థకి ఉక్కు ప్రవీణ్ అభినందన



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 4** టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి శనివారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసిన డిఎస్పీ, ప్రొద్దుటూరు పోలీసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల పలువురు పోలీసులపై అనవసర విమర్శలు చేశారని, కానీ పోలీసులు వాటిని పరిగణలోకి తీసుకోకుండా వారి విధులు నిర్వహించారని వివరించారు. కేవలం వారు చెప్పిన విధంగా నడుచుకోని కారణంగానే వారు ఇటువంటి విమర్శలు చేసినట్లు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇటీవల ఓ మీడియా సమావేశంలో ప్రవర్తించిన తీరులో వారి ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకులు వ్యవహరించి వుంటే పోలీసులతో కేసులు నమోదు చేయించే వారని తెలిపారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పోలీసులను కేవలం వారి విధులను మాత్రమే సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం సూచించారని వివరించారు. రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇటువంటి విమర్శలు మాని ప్రజా సమస్యల పరిష్కారంపై మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## శాప్ డైరెక్టర్ జగదీశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసిన...స్కూల్ కరస్పాండెంట్ ఆలపాటి సంధ్య





**పోలవరం అభినవ ఆంధ్ర :** పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ని శనివారం నెల్లూరు జిల్లా విద్యార్థి స్కూల్ కరస్పాండెంట్ ఆలపాటి సంధ్య ,అలాగే పోలవరం తెలుగు మహిళ వల్లభనేని మంగతాయారు శాప్ డైరెక్టర్ జగదీశ్వరి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరిని పూలమాలతో సాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇరువురూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## దసరా సందర్భంగా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్



**గుంతకల్లు అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):** దసరా శరన్నవరాత్రు లను పురస్కరించుకొని గుంతకల్లు పట్టణంలోని 37 వ వార్డు మోదినాబాద్ నందు వార్డు టిడిపి ఇన్చార్జి చికెన్ జగన్ ఆధ్వర్యంలో శనివారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించా రు. ఈ టోర్నమెంటులో యువకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్ నందు విజేతలగా బెంచ్ కొట్టాల హాసిమ్ 8 టీం..రన్నర్ మోదినాబాద్ యంగ్ స్టార్ టీం.. విన్నర్ టీంకు పదివేల రూపాయలు ప్రైస్ మనీ తో పాటు కప్పు మరియు రన్నర్ టీంకు 5000 రూపాయలు ప్రైస్ మనీ తో పాటు కప్పును చికెన్ జగన్ విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల జగన్నాథ్,నాలుగో వార్డ్ టిడిపి ఇంచార్జ్ నగర డోనా.రవికుమార్,33వ టిడిపి ఇంచార్జ్ నగర డోనా వీరేష్, టిడిపి నాయకులు అంజి, ఆర్గనైజర్స్ నవీన్ భరత్, ఆనంద్,వీరేష్,శాంతిరాజ్, పౌల్,అంజి డిజె,అశోక్,అంజి, లిటిల్ స్టార్ టీం,లడ్డ వీరేష్, బన్నీ మోదీనాబాద్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కసాపురం రమేష్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



**గుంతకల్లు అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో మారుతి నగర్ నందు భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కసాపురం రమేష్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్,కసాపురం సీనియర్ క్రికెటర్ల సహకారంతో టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.ఈ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ హాజరై టాస్ ఎగరవే యడం జరిగింది.టాస్ కొనకండ్ల జట్టు గెలిచింది. కొనకండ్ల వర్సెస్ వై టీ చెరువు టీంలు పాల్గొని క్రికెట్ ఆడడం జరిగింది.తొలత బ్యాటింగ్ ఎంచుకున్న కొనకండ్ల టీం ఆట ముగిసేసరికి నిర్ణీత 6 ఓవర్లకు కాను, నాలుగు వికెట్లు కోల్పోయి 78 పరుగులు చేసినది.తర్వాత బ్యాటింగ్ చేపట్టిన వై టీ చెరువు గ్రామ శ్రీనివాసులు జట్టునిర్ణీత ఆరు (6) ఓవర్లు ముగిసేసరికి 50 పరుగులు చేసింది. విజయం కొనకొండ్ల గ్రామ జట్టు గెలిచినది.కొన కొండ్ల గ్రామం జట్టు కెప్టెన్ అశోక్ జట్టు బ్యాటింగ్ అండ్, ఫి ల్డింగ్ తనదైన శైలి లో ప్రారంభించి విజయం వైపు జట్టును నడిపించడం జరిగింది.గెలిచిన జట్టును ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామి దాస్ మాదిగ మాట్లాడుతూ, యువత క్రీడలు పట్ల ఆసక్తి కనపరిచి స్పోర్ట్స్ లో విజయం సాధించి, గ్రామానికి జిల్లాకు రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని యువత స్పోర్ట్స్ క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండుల్కర్, అజారుద్దీన్, కపిల్ దేవ్,విరాట్ కోహ్లీ ఎంఎస్ ధోని లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని తమ ఉత్తమ ప్రతిభను కనపర్చాలని యువతను ప్రోత్సహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కసాపురం రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసులు,హెల్త్ డిపార్ట్మెంట్ సీనియర్ క్రికెట్ సుధాకర్, కసాపురం ఎంపీటీసీ చాకలి రామాంజనేయులు,కసాపురం మాజీ సర్పంచ్ వెంకటేసులు కసాపురం గ్రామ పెద్దలు చంద్ర రెడ్డి,గంతుల శ్రీనా,టోర్నమెంట్ అంపైర్లుగా గంతుల ఎర్రి స్వామి,రవి జట్ల కామెంట్రీ గా వ్యవహరించిన గుంతకల్లు డేవిడ్ వివిధ గ్రామాల నుండి వచ్చిన జట్టు సభ్యులు తిలకించడానికి వచ్చిన ప్రేక్షకులు తదితరులు పెద్ద ఎత్తున ఈ టోర్నమెంట్లో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మరో విప్లవాత్మకమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.






టిడిపి నాయకులు చంద్రశేఖర్

**ఏమ్మిగనూరు ప్రజా జ్యోతి (అక్టోబర్ 04):** ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించిన టిడిపి నాయకులు చంద్రశేఖర్..ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి కుర్ణీ కల్యాణ మండపం వరకు జరిగిన భారీ ఆటో ర్యాలీలో ఆటో డ్రైవర్లు మరియు కూటమి నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుర్ణీ కల్యాణ మండపం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువనేత నారా లోకేష్ గార్ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తొలి ఏడాది 2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లో రూ.15వేల చొప్పున రూ.436 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 1,206 మందికి రూ.1.81 కోట్లు జమ అయ్యాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పట్టణ అధ్యక్షులు మహేష్, నందవరం మండలం అధ్యక్షులు కాశీం వలి, ముగతి భార్గవ యాదవ్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా ఉంటుంది.






- రూ.15 వేలు సాయం చేసి సీఎం మాట నిలబెట్టుకున్నాడు...!
- మోడీ,చంద్రబాబు,పవన్ కళ్యాణ్ త్రిమూర్తులు..!
- కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

**కావలి అక్టోబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్)** ప్రజల దైనందిన జీవితంలో కీలక భాగస్వాములైన ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం కావలి పట్టణంలో నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముసునూరులోని ఎమ్మెల్యే కార్యాలయం నుండి మద్దూరు పాడులోని ఎస్ఎంకే కల్యాణ మండపం వరకు ఆటోను 6 కిలోమీటర్లు నడిపి డ్రైవర్లతో మమేకమయ్యారు. ప్రజలతో, డ్రైవర్లతో మాట్లాడుతూ ఆయన వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల బతుకులు సుఖంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలలు కంటున్నారన్నారు .డ్రైవర్ వర్గం వంటి కష్టజీవులు ఆర్థికంగా స్థిరపడాలనేది ఆయన సంకల్పం అన్నారు. కావలి నియోజకవర్గంలో 1888 మంది ఆటో డ్రైవర్లకు 15,000 చొప్పున మొత్తం రూ.2.84 కోట్లు జమ చేయడం జరిగిందని చెప్పారు. నెల్లూరు జిల్లాలో 17,406 మందికి 26.10 కోట్లు,రాష్ట్ర వ్యాప్తంగా 2,90,040 మందికి 436 కోట్లు పంపిణీ చేయడం సీఎం సంకల్పానికి నిదర్శనమని వివరించారు. ఏ కష్టమొచ్చినా ప్రభుత్వం మీ వెంటే ఉంటుందని, ఎవరూ ఒంటరిగా లేరని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. డ్రైవర్లు అనవసర వేధింపులకు గురి కాకూడదని పోలీస్ శాఖకు ఎమ్మెల్యే తెలిపారు. తాగి డ్రైవ్ చేయడం తప్ప వేరే కారణాలకు కేసులు పెట్టకూడదని, లైసెన్స్ లేకుంటే కూడా రూల్ ప్రకారం సలహా ఇవ్వాలి కానీ వేధించ కూడదన్నారు. ఆటో డ్రైవర్ కుటుంబం కూడా మనదేనని అన్నారు. ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్,ఫిట్నెస్ సర్టిఫికేట్, లైసెన్స్ సౌకర్యాలు సమయానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కావలి ప్రాంతంలో అభివృద్ధి ప్రాజెక్టులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. రామయపట్నం పోర్ట్, బీపీసీఎల్ ప్రాజెక్టు,ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టులు మొదలైనవి రూపుదిద్దు కుంటున్నాయన్నారు. ఇవి పూర్తవగానే ఆటో డ్రైవర్లకు ఉపాధి అవకాశాలు విస్తారంగా లభిస్తాయని అన్నారు. కావలి అభివృద్ధికి ముఖ్యమంత్రి,కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర మంత్రుల సహకారం నిరంతరంగా లభిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను త్రిమూర్తులని అన్నారు. చంద్రబాబు ఇచ్చిన ప్రతి మాటను నిలబెడుతున్నారని,76 ఏళ్ల వయసులోనూ ఆయన కష్టపడే తీరు అందరికీ ఆదర్శం అని అన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకంకు అర్హులై ఉండి ఎవరైనా లబ్ధి పొందకపోతే వెంటనే సచివాలయం లేదా మున్సిపల్ కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఒక్క అర్హుడు కూడా పథకం దక్కకుండా మిగలకూడదన్నారు. ఏ ఆటో డ్రైవర్ ఇబ్బందిపడినా నేరుగా నా కార్యాలయాన్ని సంప్రదించండని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ, డిఎస్పి శ్రీధర్, ఆర్టీవో మురళీధర్, మునిసిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్,తహసిల్దార్ శ్రావణ్ కుమార్,కావలి ఎంపీడీవో శ్రీదేవి బోగోలు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, కావలి ఏం సి చైర్మన్ పోతగంటి అలేఖ్య,టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ,బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు ,గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, కండ్లగుంట మధుబాబు నాయుడు, బిజెపి నాయకులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్,జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విటల్,జ్యోతి బాబురావు, దావులూరి దేవకుమార్,నాయుడు రాంప్రసాద్, టిఎన్టియుసి నాయకులు,ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఘన ప్రారంభం



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 4** నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు విజయవాడ నందు ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఘనంగా ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం అయినందున ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహం వద్ద నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం నందు ఆటో కార్మికులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 2,90,243 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ..435.36 కోట్లు జమ కావడం జరిగిందన్నారు.ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి ఆటో డ్రైవర్ల సేవలో పథకం కింద 1562 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ..23,430,00 కోట్లు నేరుగా వారి ఖాతాలలో జమ కావడం జరిగిందనని తెలియజేశారు.స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేపట్టడం జరిగిందని ఆటో కార్మికులు ఇబ్బంది పడద్దనే ఉద్దేశంతో ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో లేని ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రవేశం పెట్టడం జరిగిందని తెలియజేశారు .ఆర్థిక సహాయం అందించిన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ఆటో కార్మికులందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా పరిషత్ సీఈవో, ప్రొద్దుటూరు నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ ఓబులమ్మ, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, డి ఎల్ డి ఓ జమ్మలమడుగు రామాంజ నేయులు, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, జీఎస్టీ అసిస్టెంట్ కమీషనర్ రాజనరసింహ రెడ్డి,మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ నారాయణ నాయక్,మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ వి ఎస్ ముక్తియార్,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు,, జనసేన నాయకులు శివకుమార్, జిలాన్, మురళి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు,మాజీ కౌన్సిలర్లు,కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు,నందమూరి అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ భరోసా.....!

: నియోజకవర్గంలో 1636 మందికి సహాయం..!



**ఆత్మకూరు, అక్టోబర్ 04(ప్రజా జ్యోతి న్యూస్)** స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడంతో ఆటో డ్రైవర్లకు కొంత ఆదాయం తగ్గే అవకాశం ఉన్నందున వారికి భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి రూపకల్పన చేసిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో నెల్లూరుపాళెం నుండి ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వరకు ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ భూమిరెడ్డి పావని, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మలు మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో సుమారు 1636 మంది అర్హత కలిగిన ఆటో డ్రైవర్లు ఉన్నారని, వారికి సంవత్సరానికి రూ.2.45 కోట్లు లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు నమూనా చెక్ ను అధికారులు, కూటమి నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పీ కె వేణుగోపాల్, ఎంవీఐ రాములు, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, తహశీల్దారు పద్మజ, ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ సర్ధార్, బిజెపి నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కేతా విజయభాస్కర్ రెడ్డి, గౌస్ బాష, సిరాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్లలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**శిరివెళ్ల అక్టోబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండల పరిధిలో ఎర్రగుంట్ల గ్రామంలో శనివారం 1వ వార్డు లో కొత్త రేషన్ కార్డులో పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు ఎంపిటిసి కమతం జయరాం రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు కమతం లక్ష్మిరెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ తపసి శ్రీరాము లు, శీలం లక్ష్మి ప్రసాద్, ఎదుర్ల నాగ సురేష్, వీఆర్వో నాగరాజు పంపిణీ చేశారు.

## వీధి కుక్కల నుండి మమ్ములను మా పిల్లలను రక్షించాలని మున్సిపల్ కమిషనర్ కి మరియు చైర్మన్ కి వినతి



**గుంతకల్లు అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని పాత గుంతకల్లు శివాలయం ఎదురుగా ఉన్న నాగప్ప కాలనీలో వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్న ఇవి చిన్నపిల్లల్ని,పెద్దవారిని కరుస్తున్నాయి ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకున్న పరిస్థితి ఉంది. వీధి కుక్కల నుండి మా పిల్లల ప్రాణాలు పోతాయి అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ జీవిస్తున్నామని,పిల్లలు బయటకు వెళితే మేము కూడా వారితో వెళుతున్న పరిస్థితి ఉన్నదని,పిల్లలు స్వేచ్ఛగా ఆడుకోలేని పరిస్థితి కాలనీ ఉంది. చిన్నపిల్లలు పత్యం ఉండలేక వారిని కంట్రోల్ చేయడానికి కుటుంబ సభ్యులు చాలా ఇబ్బందులు పడుతున్నామని కావున మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ నాగప్ప కాలనీలో వీధి కుక్కల్ని ఇక్కడి నుంచి తరలించాలని కుక్కల నుండి మాకు రక్షణ కల్పించాలని కోరుతూ వినీతపత్రం అందజేశారు. నాగప్ప కాలనీ వాసులు శివ, సురేంద్ర,క్షవరవత్తి సంఘం బెలగంటి. లక్ష్మీనారాయణ, బ్రహ్మ, అజయ్,కళావతి,మస్తాన్, తేజస్విని,భారతి,సావిత్రి,స్వప్న,మాధవి తదితరులు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## క్యాడేట్ మహిల్ కు అభినందనలు



**కావలి అక్టోబర్04 (ప్రజా జ్యోతి న్యూస్)** 10 ఆంధ్ర నావెల్ యూనిట్ కి చెందిన బండి మహిల్ స్థానిక వెంగలరావు నగర్ లోని శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతూ సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు పది రోజుల పాటు అరకు వాలీ లో ఎన్.సి.సి నిర్వహించిన ట్రెక్కింగ్ శిక్షణ శిబిరానికి ఎంపికై,శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వర్లు శనివారం ఉదయం ప్రార్థన సమయంలో కాడేట్ ని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయలు మాట్లాడుతూ ఇంటికి దూరంగా ఇన్ని రోజులు కఠోర శిక్షణను పూర్తి చేసుకొని రావడం ప్రత్యేకించి మిగతా పిల్లలు అందరూ సెలవలు తల్లితండ్రులు, బంధువులతో ఆనందంగా గడుపుతూ ఉంటే,మిగతా పిల్లలకి స్ఫూర్తి దాయకం మరియు అభినందనీయం అని అన్నారు. కాడేట్ మహిల్ మాట్లాడుతూ శిక్షణలో చాలా నేర్చుకొన్నాను అని ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అన్నిటికి మించి ట్రెక్కింగ్ చాలా బాగా ఉల్లాసవంతగా జరిగింది అని చెప్పాడు. ఎన్.సి.సి 10 ఆంధ్ర నావెల్ యూనిట్ ఎ.ఎన్.ఓ,థర్డ్ ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ 10 ఆంధ్ర నావెల్ యూనిట్ నెల్లూరు కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గోదం గవే సౌజన్యంతో, ప్రోత్సహం తో ఎంపిక కాబడి వెళ్లిన ఈ క్యాంపులో మొత్తం ఆరు రాష్ట్రాలు మూడు కేంద్రపాలిత ప్రాంతాలు నుండి 508 మంది క్యాడెట్స్ పాల్గొన్నారు. 13 ఆంధ్ర కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్ కుమార్ క్యాంపు కమాండెంట్ గా వ్యవహరించిన ఈ క్యాంపులో 10 ఆంధ్ర నావెల్ యూనిట్ నుండి మొత్తం 12 మంది పాల్గొనగా అందులో శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థి ఉండడం మన పాఠశాలకు,కావలి పట్టణానికి గర్వకారణమని అన్నారు. భవిష్యత్తులో ఇంకా ఈ పాఠశాల నుండి చాలామంది విద్యార్థులు అనేక రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి క్యాంపులకు ఎంపిక కాబడి మంచి పేరు తీసుకురావాలని,దేశానికి సేవ చేయాలని ఆశిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధనా సిబ్బంది ఫాహిముద్దీన్,సరళ కుమారి, విజయలక్ష్మి, భాగ్యమ్మ,సృజన, వాసవి,జనార్ధన్,రాజా,నాగలక్ష్మి, లావణ్య, తిరుపతయ్య, విజయభారతి మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో కదిలిన, కూటమి నాయకత్వం, ఆటోవాలా.

ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం..! ప్రపంచాన్ని నడిపించేది డ్రైవర్లే..!

ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కునే సంస్కృతి వైసీపీ ది..!

కూటమి సూపర్ సిక్స్- సూపర్ హిట్..! ఆటో డ్రైవర్ల ర్యాలీలో ఆటోను నడిపిన నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి..!

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి రూ 436 కోట్లు ఖర్చు.. కోటంరెడ్డి..!








**ఉదయగిరి అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ ఆదేశాలతో కూటమి నాయకత్వం ఆటోవాలా కదిలిందని,ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం తరుస్తుందని వారి సంక్షేమానికి 436 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయగిరి మండల కేంద్రంలోని గండిపాలెం సర్కిల్ నుండి ఆటో డ్రైవర్లు ఆటోలతో టిటిడి కళ్యాణమండపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారు. ఆటో డ్రైవర్లు నిర్వహించిన ర్యాలీలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆటోను నడిపి ఆటోవాలాలకు మద్దతుగా నిలిచారు. అనంతరం టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమానికి ఉదయగిరి టిడిపి మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, అధ్యక్షత వహించారు. ఆటో డ్రైవర్లను యూనియన్ నాయకులను, ముఖ్య అతిథులు నాయకులు, శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం టిడిపి అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు అన్ని వర్గాలను సమతుల్యంగా సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 4 అనగా ఈరోజు ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్ కు ఏడాదికి 15,000 చొప్పున అందిస్తుందన్నారు. ఆటో, మ్యాక్స్ క్యాబ్ ,మోటర్ క్యాబ్, డ్రైవర్లకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల 90 వేల 669 మందికి, 436 కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా, 1406 మంది డ్రైవర్లకు రెండు కోట్ల 10 లక్షల 90 వేల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. ప్రపంచాన్ని నడిపించేది డ్రైవర్ల అని ప్రతి పనిలో డ్రైవర్లది ముఖ్యపాత్ర అని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో, పదివేల చొప్పున డ్రైవర్లకు ఇచ్చి, జరిమానాల ద్వారా 15,000 వేల రూపాయలు వసూలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఇది కాకుండా గుంతల రోడ్లలో ఆటోలు మరమ్మతులకు గురై, సంపాదించుకున్న సొమ్ము రిపేర్లకు సరిపోయిందని తెలిపారు. ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి, సూపర్ సిక్స్ అమలు పరచలేరని, ప్రతి సభలో చెప్పారన్నారు. అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేసుకుంటూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, అభివృద్ధి సంక్షేమం వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశారని, ఈ ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమానికి ఆహ్వానించడం, ఉదయగిరి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరుకోవడం, నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధిలో, నేను పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఒక కోటి 50 లక్షల రూపాయల, నుడా నిధులను వెచ్చించి వింజమూరులో డ్రైనేజీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉదయగిరి అభివృద్ధికి నాలుగు వేల నుండి ఐదు వేల కోట్ల రూపాయలు అవసరం ఉందని, సంపద సృష్టించే పనిలో, ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ నిరంతరం శ్రమిస్తున్నారు. అందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో ముఖ్య పట్టణమైన వింజమూరు మండల కేంద్రంలో నుడా లేఔట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అందుకు కొన్ని శక్తులు అడ్డగిస్తున్నాయని అయినా అధికమిస్తామని తెలిపారు. దీని ద్వారా వచ్చే సంపదను అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, అమరావతి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు, భారత ప్రధాని నరేంద్ర మోడీ, సహకారంతో, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్, కృషి చేస్తున్నారన్నారు. నిధుల లోటు ఉన్నప్పటికీ ఉదయగిరి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ కృషి చేస్తున్నట్లు కొనియాడారు. ఆటో డ్రైవర్ల అందరూ వారి కుటుంబ సంక్షేమం కోసం ఇన్సూరెన్స్ చేసుకోవాలని కుటుంబానికి భరోసాగా నిలవాలని ప్రతి వృత్తిని వారు గౌరవించుకోవాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఆయన ఆరాధ్య దైవం సినిమా హీరో, హిందూపురం ఎమ్మెల్యే, నందమూరి బాలకృష్ణను స్మరించుకున్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి గారిని స్థానిక నాయకులు ఆటోడ్రైవర్లు యూనియన్ నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్, కదిరి రంగారావు, రాజకీయ కార్యదర్శి మాలేపాటి చైతన్య, రాష్ట్ర కార్యదర్శి ఎల్సి రమణారెడ్డి, మద్దసాని వెంకటేశ్వర్లు, మట్ల శాంతి, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్ కే రియాజ్, సొసైటీ చైర్మన్లు, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, గడ్డం వెంకటేశ్వర్లు, అల్లిక మధు, గండిపాలెం ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, మండల కన్వీనర్లు, సీనియర్ నాయకులు ,గూడా నరసారెడ్డి, కప్ప ప్రభాకర్, చింతల శ్రీనివాసులు, పేలపూడి వెంకటరత్నం, ఉండేల గురువారెడ్డి, చంద్ర మధుసూదన్ రావు, బిజ్జం కృష్ణారెడ్డి, పోలినేని చంద్రబాబు, పులిగుంట్ల మధు మోహన్ రెడ్డి, తిరుమలరెడ్డి, బిజెపి అధ్యక్షులు విజయలక్ష్మి నారాయణరెడ్డి, కల్లూరి సురేందర్ రెడ్డి, కలివేల జ్యోతి, చికుర్తి రవీంద్రబాబు, చిదర్ల మల్లికార్జున, నియోజకవర్గంలోని తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఆటో డ్రైవర్లు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల కళ్ళల్లో ఆనందం...!







- కోవూరులో ఆటో డ్రైవర్ల భారీ ర్యాలీ..
- జిందాబాద్ చంద్రబాబు నాయిడు, వర్ధిల్లాలి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకత్వమన్న నినాదాల హోరు....!
- గత ప్రభుత్వంలో 260 కోట్లు ఖర్చు చేస్తే... కూటమి ప్రభుత్వం ఆటో సోదరులకు 435 కోట్లు ఆర్థిక సహాయం అందించింది....!
- కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు వేధింపులు లేవు. గ్రీన్ ట్యాక్స్ లు, రోడ్ ట్యాక్స్ ల భయం లేదు..!
- ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా కోవూరు నియోజకవర్గంలో 2 వేల 795 మంది లబ్ధి పొందారు...!
- ఎపి ఆగ్రోస్ ఛైర్మెన్ మాలేపాటి సుబ్బా నాయుడు.

**నెల్లూరు బ్యూరో అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి న్యూస్)** డ్రైవర్ల సేవలో పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల 90 వేల 669 మంది డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందించి కూటమి ప్రభుత్వం పక్షపాతి అని ప్రక్షపాత ప్రభుత్వమని సిఎం చంద్రబాబు నాయుడు గారు నిరూపించారన్నారు ఎపి ఆగ్రోస్ ఛైర్మెన్ మాలేపాటి సుబ్బా నాయుడు గారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి ఆదేశాలతో కోవూరు కెవిఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోవూరు గ్రామంలోని బజారు సెంటర్ నుంచి కెవిఎస్ కళ్యాణ మండపం వరకు ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. జై తెలుగుదేశం పార్టీ. జై జై చంద్రబాబు నాయిడు, వర్ధిల్లాలి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకత్వం అన్న నినాదాలతో ఆటో డ్రైవర్లు కోవూరు వీధుల్లో హోరెత్తించారు. అనంతరం పార్టీ ప్రతినిధిగా పాల్గొన్న ఎపి ఆగ్రోస్ ఛైర్మెన్ మాలేపాటి సుబ్బా నాయుడు గారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2 లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు 15 వేలు ఆర్థిక అందిస్తూ తలపెట్టిన ఆటో డ్రైవర్ల సేవలలో పథకం ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం యిచ్చిన దసరా కానుకగా అభివర్ణించారు. గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు 260 కోట్లు ఖర్చు చేస్తే... కూటమి ప్రభుత్వం ఆటో సోదరులకు 435 కోట్లు ఆర్థిక సహాయం అందించిందన్నారు.. అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వారి కుటుటంబాల్లో ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటే భయపడాల్సిన పరిస్థి ఉండేదని గుంతల రోడ్లు, పోలీసుల కేసులతో ఆటో తిప్పాలంటేనే భయపడే పరిస్థితి వుండేదన్నారు. గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు10 వేలు మాత్రమే యిస్తే కూటమి ప్రభుత్వం 15 వేలు యిచ్చి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అందజేసే 15 వేల ఆర్థిక సహాయంతో డ్రైవర్లు తమ వాహనాల రిపేర్లు, మెయింటెనెన్స్, కుటుంబ అవసరాలు ఆసరాగా ఉంటుందన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే ఆటో సోదరులకు ఆర్థిక చేయూత ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం గౌవర భృతి అందజేస్తుందన్నారు. అనంతరం రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ కోవూరు మండలంలో 773 విడవలూరు మండలంలో 257, కొడవలూరు మండలంలో 456 ఇందుకూరు పేట మండలంలో 613 బుచ్చి రూరల్ మరియు అర్బన్ మండలాలలో 696 కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో 2 వేల 795 మందికి లబ్ధి చేకూరిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాకదాదాపు కోట్లతో రోడ్లను మరమ్మతు చేసి ప్రయాణాన్ని సులభం చేసిందని పాత వాహనాలపై ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను 20 వేల నుంచి 3 వేలకు తగ్గించి డ్రైవర్లకు ఉపశమనం కల్పించిందన్నారు. అర్హత ఉన్నప్పటికీ జాబితాలో పేరు లేకుంటే ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి సంబంధించి డ్రైవర్ల అకౌంట్లో డబ్బులు పడుకుంటే సమస్యను పరిష్కరించేలా ప్రభుత్వం ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థను కూడా అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లు కూటమి ప్రభుత్వ అధినేత సిఎం చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి ఇ ఓ మోహన్ రావు, ఎంపిపి తుమ్మల పార్వతి, ఏఎంసీ ఛైర్మెన్ బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, సర్పంచ్ యాకసిరి విజయమ్మ, తెలుగుదేశం పార్టీ కోవూరు, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరు పేట, బుచ్చి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, బెజవాడ జగదీశ్, గుత్తా శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, జెట్టి మదన్ మోహన్ రెడ్డి మరియు అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## దోమతెరలు వాడండి- దోమకాటు నివారించండి...!



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 4( ప్రజా జ్యోతి న్యూస్ )** కీటక జనిత వ్యాధుల నియంత్రణలో భాగంగా శనివారం నెల్లూరు జిల్లా మలేరియా అధికారిని డాక్టర్ హుస్సేన్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా జొన్నవాడ పిహెచ్సి పరిధిలోని ఎస్టి కాలనీ ప్రాంతంలో పర్యటించి ఆరోగ్యమే మహా భాగ్యం, దోమతెరలు వాడండి దోమకాటు నివారించండి, వేపాకుపొగ దోమలకు సెగ అనే నినాదములతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు వైద్య సిబ్బందికి ప్రతి శుక్రవారం ఫ్రైడే కార్యక్రమాన్ని నిబద్ధతతో పాటించవలెనని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూచుకొనవలెనని రాత్రి సమయంలో నిద్రపోయేటప్పుడు దోమతెరలు వాడవలెనని తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మరియు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21వ బ్లాక్ ప్రధాన కాలువను పరిశీలించిన టిజిపి చైర్మన్ చెన్నా రెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి.



**రుద్రవరం అక్టోబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్** మండల పరిధిలోని 21వ బ్లాక్ ప్రధాన కాలువ వద్ద సీసీ లైనింగ్ దెబ్బతిని కాలువ కట్టకు ప్రమాదం పొంచి ఉండడంతో రైతుల విజ్ఞప్తి మేరకు తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి మరియు తెలుగు గంగ అధికారులు శనివారం పరిశీలించారు. ప్రస్తుతం తెలుగు గంగ ప్రధాన కాలువకు నీరు అధికంగా ప్రవహిస్తుండడం ప్రధాన కాలువకు ఉన్నటువంటి లైనింగ్ దెబ్బతినడం మరియు కాలువ కట్ట అధిక నీటి కోతకు గురి అయితే రైతులు ఏ మేరకు నష్టపోతారు అన్న వివరాలను స్థానిక రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. లైనింగ్ దెబ్బతిన్న కాలువ కట్ట నీటి ప్రవాహానికి కోతకు గురై గండి పడితే రైతులు సాగుచేసిన పంట పొలాలు దెబ్బతింటాయని చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి డిజిపి అధికారులను వెంటబెట్టుకొని లైనింగ్ దెబ్బతిన్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. ఏ మేరకు వర్క్ ఎస్టిమేషన్ చేయాలో పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని చైర్మన్ కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని టీజీపీ చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు టీ జి పి అధికారులు రైతులు స్థానిక నీటి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## అడవులను కాపాడుకుందాం వన్య ప్రాణులను సంరక్షించుకుందాం.




**రుద్రవరం అక్టోబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్** అడవులను కాపాడుకుందాం వన్యప్రాణుల సంరక్షించుకుందాం అని నూతల సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని హరినగరం గ్రామంలో అడవులు వన్య ప్రాణుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ అనురాగ్ మీనా రేంజి ఆఫీసర్ ముర్తుజావలి ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. వన్యప్రాణులను వేటాడిన ఎడల వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారము కఠినమైన శిక్ష విధించబడును. వన్య ప్రాణుల నివాసాలను సంరక్షించి జీవవైవిద్యమును పరిరక్షించాలని, వన్యప్రాణులు గ్రామాలలోనికి వస్తే వాటికి హాని చేయవద్దని వెంటనే ఈ విషయమును అటవీ అధికారులకు తెలియజేయాలని, పంట పొలాల చుట్టూ కరెంటు తీగలు గాని, ఉచ్చులు గాని పెట్టవద్దని, వాటికి ఆవాసాలైనటువంటి అడవులను నరకవద్దని, గ్రామానికి సమీపంలో ఉన్న మీరు చెట్లను నరకవద్దని , అడివిలో ఎక్కడైనా మంటలు మండితే వాటిని ఆర్పి వేయడానికి అటవీ అధికారులైన మాకు సహకరించాలని తెలియజేయడమైనది. హరి నగరం గ్రామంలో మానవహారం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు మత్తర్ భాష, రామకృష్ణ, బీట్ ఆఫీసర్ల , మదన్ గోపాల్, సుభాష్, హుస్సేన్ భాష , వెంకటేశ్వర రెడ్డి, చెక్ పోస్ట్ సిబ్బందిగ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## ఇలాగైతే ప్రమాదాలు జరగకుండా... ఉంటాయా?



**సీతారాం పురం అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి న్యూస్)** సీతారామ పురం మండలం లో జాతీయ రహదారి పై ( ఎన్ హెచ్ 167 బి జి) పూర్త య్యాక ప్రమాదాల సంఖ్య ఎక్కువైంది. రోడ్డుపై పంటలు ఆరబోస్తే జరగకుండా ఉంటాయా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. గత నెలల్లో అదే రోడ్డుపై తల్లి, కొడుకు ప్రమాదానికి గురయ్యారు. హైవే నిర్వాహకులు హెచ్చరించిన కొందరు రైతులు అర్థం చేసుకోవటం లేదని అధికారులు అంటున్నారు. ఒక్కసారి నిర్లక్ష్య వైఖరి నిండు ప్రాణాల మీదకు వస్తుందని ప్రజలు వాపోతున్నారు.

# ఆటో డ్రైవర్లకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ






**ఆళ్లగడ్డ అక్టోబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్** సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్ కి 15వేల రూపాయలు వారి అకౌంట్లో వేయడం చాలా సంతోషమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేయడం జరిగింది. శనివారం రోజు అఖిల ప్రియ నాలుగు రోడ్ల కూడలి నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ఆటో డ్రైవర్లతో, ఆటో నడుపుతూ ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఆళ్లగడ్డ వ్యాప్తంగా 1244 మంది డ్రైవర్లకు 1.96 లక్షల రూపాయలు, ఇవ్వడం జరిగిందని, అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం 3 ఆటో స్టాండ్లు త్వరలోనే పూర్తి చేస్తామని, ఆటో డ్రైవర్లకు ఎప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అన్నీ అమలు చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం తోనే ప్రతి పేదవాడి జీవితంలో వెలుగులు నిండాయని, ప్రతి వస్తువుపై జీఎస్టీ రేట్లు తగ్గించి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసామని, మన ఆళ్లగడ్డ లోని డీఎస్సీ కి 200 మంది ఎంపిక అవడం చాలా సంతోషమని, మా నుండి ఏం అవసరం వచ్చినా ఏ టైంలో అయినా మా వాట్సాప్ సేవలు మీకు అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని ఆళ్లగడ్డ అభివృద్ధికి మీరందరూ సహకరిస్తే మీరు ఊహించనంత రీతిలో ఆళ్లగడ్డ అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు

# సమస్యల పరిష్కారం కోసం కూటమిపై పోరుకు సిద్ధం

-అక్టోబర్ 7న ఛలో విజయవాడ జయప్రధానికి పిలుపు.
-ఫ్యాప్టో నేతలు మాదన విజయ కుమార్, జి.వి.సుబ్బారెడ్డి, సి.రామచంద్రారెడ్డి



**బద్వేల్ అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)** విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వంపై పోరుకు సిద్ధమని ఫ్యాప్టో నేతలు మాదన విజయ కుమార్, జి.వి.సుబ్బారెడ్డి, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ అక్టోబర్ 7వ తేదీ ఫ్యాప్టో ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సాయంత్రం బద్వేలులోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పాలకవర్గాలు ఘోరంగా విఫలమవుతున్నాయని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తుందని ఆశించారన్నారు. అప్పటి ప్రతిపక్ష హోదాలో కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీల ఇచ్చారని, ఆ హామీలను నిజమని నమ్మి, కూటమి ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే, ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని చెప్పిన కూటమి పెద్దలు అధికారంలోకి వచ్చి 16 మాసాలకు కావస్తున్నా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 2023 జూలై 1వ తేది నుండి 12వ పిఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఆ వైపుగా చర్యలు లేవన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ తన బాధ్యతలకు రాజీనామా చేసినప్పటికీ, నూతన చైర్మన్ ను నియమించడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తక్షణం 12వ పిఆర్సీని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాల్సిన డి.ఎ లు సైతం అమలుకు నోచుకోవడం లేదని ఆరోపించారు. నాలుగు డిఏలు చెల్లింపులకు నోచుకోక పెండింగ్లో ఉన్నాయన్నారు. డి.ఎ లకు పెండింగ్ డి.ఏలు గా నామకరణం చేసిన ఘనత పాలకవర్గాలకే దక్కుతుందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలోగా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలన్నిటినీ చెల్లిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. కేవలం 7500 కోట్ల రూపాయల బకాయిలు మాత్రమే చెల్లించిందని, మిగతా 30 వేల కోట్ల బకాయిల చెల్లింపులపై స్పష్టత లేదన్నారు. 12 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని అసెంబ్లీ సాక్షిగా తప్పుడు ప్రకటనలు చేశారని ఆరోపించారు. తక్షణం పెండింగ్ డి.ఏ లతో పాటు, బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విషయంలో కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. దశాబ్దాల తరబడి పెండింగ్లో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించడంలో పాలకవర్గాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి విద్యాశాఖలో నెలకొని ఉన్న అసంబద్ధాలను తొలగించాలని, 72, 73, 74 జీవోలను అమలు చేయాలని వారు కోరారు. హై స్కూల్ ప్లస్ పాఠశాలలలో ఉపాధ్యాయ నియమకాలు చేపట్టి, హై స్కూల్ ప్లస్ పాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్లో ఉన్న కారుణ్య నియమాకాలను తక్షణమే చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. కరోనా మహమ్మారీతో మరణించిన ఉద్యోగుల కుటుంబాలు కారుణ్య నియమాకాలకు నోచుకోక దుర్భర జీవితాలను గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా ప్రకటించిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని వారు డిమాండ్ చేశారు. 2010 కి ముందు నియమితులైన ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలనే సుప్రీం తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు. ఈ సమస్యల సాధన కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో అక్టోబర్ 7వ తేదీ విజయవాడలోని ధర్నా చౌక్ లో జరగబోయే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, ఎస్టీయూ, హెచ్ఎమ్ఎ సంఘాల నాయకులు కె.సుధాకర్, కె.శ్రీకాంత్, ఎం.సుబ్బరాయుడు, ఎస్.దేవానందం, రమేష్ రాజా, టి.శ్రీనివాసులు, గంజి పెంచలయ్య, ఎస్.మస్తాన్ వలి, ఎద్దు జకరయ్య, వెంకటసుబ్బయ్య, పి.చక్రపాణి, మునెయ్య, లాజరయ్య, కొండయ్య, శేషాద్రి, విజయ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సంక్షేమానికి చంద్రబాబు సూపర్ సిక్స్ బహుమతిః ఏలేశ్వరం లో ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభం



**అన్నవరం అక్టోబర్ 4 ప్రజా జ్యోతి రిపోర్టర్ బీఎస్పీ ప్రసాద్** రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని శనివారం ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఘనంగా ప్రారంభించారు.విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకానికి శ్రీకారం చుట్టగా, ఏలేశ్వరం కేంద్రంగా స్థానికంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది.ఈ పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి సంవత్సరానికి రూ.15,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. నియోజకవర్గంలో మొత్తం 1561 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.2 కోట్లు 34 లక్షలు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్తో పాటు మునిసిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, లోక్సభ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్సీ రాజశేఖర్, డీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా టీడీపీ అధ్యక్షులు నవీన్ కుమార్, తోట నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మూడు కిలోమీటర్లపాటు ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించగా ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. ర్యాలీలో మంత్రి పొంగూరు నారాయణ, సానా సతీష్ బాబు స్వయంగా ఆటోలు నడపడం విశేషంగా మారింది. ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. పేదల కోసం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ కార్యక్రమాలు ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నాయని, అందులో భాగంగానే ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఆటో కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ, ప్రతి పేదవాడు సంతోషంగా జీవించాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం పథకాలను రూపొందిస్తోందని, ఈ పథకం ఆ దిశగా ఒక గొప్ప అడుగు అని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ఆనందంతో ఆటో డ్రైవర్లు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.


## రాష్ట్రస్థాయి ధర్నాను విజయవంతం చేయండి..!




**ఆత్మకూరు, అక్టోబర్ 04(ప్రజా జ్యోతి న్యూస్)** ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి విముక్తి కలిగించాలని, 12వ పీఆర్ సీ నియమించి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, సీపీయస్ రద్దు, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధన, పెండింగ్ బకాయిలు చెల్లింపు తదితర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 7వ తేది విజయవాడలోని ధర్నాచౌక్ వద్ద జరిగే రాష్ట్రస్థాయి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో నెల్లూరు జిల్లా కార్యవర్గసభ్యులు ఏ సురేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్ పల్లి వద్ద ఫ్యాప్టో సభ్య సంఘాల బాధ్యులతో కలసి ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఫాప్టో కార్యవర్గసభ్యులు ఎస్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు నూతన ప్రభుత్వం మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, ఈ ప్రభుత్వం ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని, పెండింగ్ లో ఉన్న వేల కోట్ల బకాయిలు చెల్లించాలన్నారు. ఫ్యాప్టో కార్యవర్గసభ్యులు ఎం గంగాధర్ మాట్లాడుతూ బదిలి పొంది రిలీవ్ కాని వారిని వెంటనే రిలీవ్ చేయాలని, సీపీయస్ రద్దు చేసి పాత పింఛను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో బాధ్యులు బి శివప్రసాద్, ఆర్ వెంకటేశ్వర్లురెడ్డి, జె కొండయ్య, వీ మల్లికార్జున, ఆర్ రామసుబ్బారెడ్డి, హెచ్ హరికృష్ణ, కె పెంచలయ్య, వి వెంకటేశ్వర్లురెడ్డి, షేక్ కరీం మొహిద్దీన్, కె సుధాకర్, వై రమణారెడ్డి, వై చంద్రమోహన్ రెడ్డి, మోహన్ రావు, సీహెచ్ శివకుమార్, ఇస్మాయిల్, ఎస్ శివరామిరెడ్డి, షేక్ సంధాని, షరీఫ్, మహబూబ్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:

మంత్రి కొలుసు పార్థసారధి




**బాపట్ల అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా అద్దంకి పట్టణంలోని ఎస్.వి. కన్వెన్షన్ హాల్లో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, వారితోపాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పట్టణంలో ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ నిర్వహించగా, మంత్రి స్వయంగా ఆటో నడపడం విశేషంగా మారింది. జిల్లాలో మొత్తం 6,859 మంది ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.10.28 కోట్లు నేరుగా జమ చేసినట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని, ముఖ్యంగా సూర్యలంక బీచ్ వల్ల ఆటో డ్రైవర్లకు కొత్త ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని తెలిపారు.మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించడం సంతోషదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 6, 7వ తేదీన మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్



**ఉదయగిరి మండల అక్టోబర్ 04 (ప్రజా జ్యోతి న్యూస్)** ఈనెల 6,7 వ తేదీలలో ఉదయగిరి మండల స్థాయి స్కూల్ గేమ్స్ షడరేషన్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆరవ తేదీ ఆదిలాటిక్స్ వాలీబాల్ చెస్ పోటీలు ఏడవ తేదీ కబడ్డీ బ్యాడ్మింటన్ షటిల్ యోగ కోకో పోటీలు నిర్వహిస్తున్నారు 17 ఏళ్లలోపు విద్యార్థులు అర్హులని తెలిపారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వెల్దుర్తి పట్టణంలో 5 వ అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం కార్యక్రమం

సూపర్వైజర్ పద్మావతమ్మ మేడం ఆధ్వర్యంలో



**(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 04** వెల్దుర్తి మండల కేంద్రంలోపోషణ మాసం కార్యక్రమం తల్లులకు గ్రామ ప్రజలకు పోషణ మాసం గురించి వివరిస్తూ అంగన్వాడి కేంద్రంలో మరియు ఇంటి చుట్టుపక్కన పరిసరాల్లో చెత్త లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి అంగన్వాడి స్కూల్ పిల్లలందరితో ప్లాస్టిక్ వాడకం వల్ల నష్టాలు తెలియజేస్తూ ప్లాస్టిక్ వాడకూడదని వ్యతిరేకంగా ఫ్లెక్సీ కార్డులు పట్టించి ర్యాలీ చేయడం జరిగింది ప్లాస్టిక్ లేని ప్రపంచం కోసం కృషి చేస్తాను అనే సందేశం తో ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త ఎస్ ఈదమ్మ మరియు హెల్పర్ తల్లులు పిల్లలు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు

# అప్రమత్తతే ఆరోగ్యానికి శ్రీరామరక్ష

**శిరివెళ్ల అక్టోబర్ 04 ప్రజా జ్యోతి న్యూస్** సిఐ, దస్తగిరి బాబు,ఎస్ఐ చిన్న పీరయ్య యాదవ్. పంట పొలాలకు పిచికారి చేసే సమయంలో కనీస జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం. శిరివెళ్ల పంట పొలాల్లో పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుందని నిర్లక్ష్యాన్ని వీడి అప్రమత్తంగా ఉంటే ఆరోగ్యానికి కుటుంబానికి శ్రీరామరక్షగా ఉంటుందని శిరివెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ లు పేర్కొన్నారు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ అధ్యక్షతన రైతులకు వ్యవసాయ కూలీలకు పెస్టిసైడ్ దుకాణం యజమానులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సిరివెళ్ల సర్కిల్ పరిధిలోని రుద్రవరం, సిరివెళ్ల మండలాల పరిధిలో నిర్లక్ష్యంగా పంట పొలాలకు పిచ్చికారి చేసి ఇటీవల ఇద్దరు మృతి చెందారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పంట పొలాలకు రసాయనిక మందులను పిచికారి చేసే సమయంలో సరైన అవగాహన లేకపోతే అనర్థాలూ తప్పవని సూచించారు.పంట పొలాలకు సోకిన చీడపీడల నివారణ కోసం రైతులు పురుగుమందులను నిర్లక్ష్యం వహిస్తే ప్రాణానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అవగాహన లేమితో అనారోగ్యం పాలవుతున్న రైతులు ఆర్థికంగా ఆరోగ్యపరంగా తీవ్ర నష్టం కలుగుతున్నదని అన్నారు. రసాయనిక మందుల వినియోగం పెరిగిపోవడం, మందుల్లో మోతాదు పెరగడం, అందుకు తగ్గట్టుగా రైతులు రక్షణ చర్యలు తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల అనేక అనర్థాలు ఎదురవుతున్నాయన్నారు. పైరుకు సోకిన చీడపీడల నివారణకు ఏ మందులు వాడాలో అనుభవం కలిగిన వ్యవసాయ, ఉద్యాన వన అధికారుల సూచన మేరకు తగిన మోతాదులో పిచికారీ చేయాలన్నారు. డీలర్ల నుంచి కొనుగోలు చేసిన రసాయనిక మందులను ఇంట్లో చిన్న పిల్లలకు దూరంగా ఉంచాలని పిచికారీ సమయంలో రక్షణ దుస్తులు ధరించడం తప్పనిసరీ అని కాళ్లు, చేతులు పూర్తిగా కప్పి ఉండే విధంగా చొక్కాలు, ప్యాంట్లు ధరించాలి. ముఖానికి మాస్క్ లేదా రక్షణ వస్త్రం కట్టుకోవాలి. కళ్లకు అద్దాలు పెట్టుకుంటే మంచిదని పురుగుమందు కలిపేటప్పుడు చేతులకు తప్పనిసరిగా గ్లౌజులు ధరించాలి. కర్ర సహాయంతో కలపడం ఉత్తమం.అని ఎ ఎస్సై చిన్న పిరయ్య తెలిపారు.మందు సీసాలను ఎట్టి పరిస్థితుల్లో నోటితో తీయరాదని. పిచికారీ సమయంలో స్ప్రేయర్ నాజిల్‌కు ఏదైనా అడ్డు తగిలినట్లయితే నోటితో తీయడం ప్రమాదకరం ప్రాణాంతకరమని పోలీస్ అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన రిజిస్టర్ అయిన డీలర్ దగ్గర నుండే క్రిమి సంహారక మందులు కొనుగోలు చేయాలన్నారు. గ్లవ్స్, మాస్క్, బూట్లు, ఫుల్ స్లీవ్ బట్టలు వేసుకావాలని గాలి దిశకు విరుద్ధంగా నిలబడి పిచికారి చేయాలని తినడం, తాగడం, పొగ త్రాగడం, పాన్/గుట్కా వాడడం వల్ల శరీరంలో స్లో పాయిజన్ కు



గురయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఉదయం లేదా సాయంత్రం సమయాలలో పిచ్చికారి చేస్తే ఉత్తమమని పేర్కొన్నారు చేతులు, ముఖం, కాళ్లు సబ్బుతో బాగా కడుక్కోవాలని సూచించారు. వాగులు, బావులు, చెరువులలో మందు పారేయరాదన్నారు. ప్రతి రోజు పిచికారీ చేసే రైతుల్లో చాలా మంది వాంతులు, తలనొప్పి, శ్వాసకోశ సమస్యలతో ఆసుపత్రిలో చేరుతున్నారు. కాబట్టి తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. తలనొప్పి, వాంతులు, మైకం, కళ్ళు మండటం వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని డాక్టర్‌కి వాడిన మందు ప్యాకెట్/బాటిల్ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీసులు అగ్రికల్చర్ అసిస్టెంట్లు సిబ్బంది రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమమే కూటమి ధ్యేయం







- ఎన్నికల్లో ఇచ్చిన హామీను నిలబెట్టుకున్న ప్రభుత్వం కూటమి
- ఆటో డ్రైవర్ల సేవా కార్యక్రమంలో ఎమ్మెల్యే కూన రవికుమార్
- కాకి ధరించి ఆటో డ్రైవర్లతో ర్యాలీ నిర్వహించి సందడి చేసిన కూన
- ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి వైభవంగా పాలాభిషేకం






**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ఆటో డ్రైవర్ల సేవా కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకారం చుట్టింది.ఇందులో భాగంగా ఆమదాలవలస పట్టణంలో జూనియర్ కళాశాల గ్రౌండ్ వద్ద నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పొందూరు , సరుబుజ్జిలి , బూర్జ ,ఆమదాలవలస మండలాలకు చెందిన ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకి చొక్కా ధరించి ఆటో డ్రైవర్లతో కలిసి రవికుమార్ ర్యాలీ నిర్వహిస్తూ సందడి చేశారు. అనంతరం 20 కోట్ల 83 లక్షల 5 వేల రూపాయల చెక్ ను విడుదల చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఆటో డ్రైవర్లు ప్రజలకు నిరంతర సేవలు అందిస్తూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయమన్నారు.డ్రైవర్ల కుటుంబాల భద్రత, ఆర్థిక స్థిరత్వం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వం వాహనమిత్ర పథకం ద్వారా అనేక అన్యాయాలకు పాల్పడిందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న మహిళలు కోసం ఫ్రీ బస్సు , దసరా కానుకగా ఆటో కార్మికులకు 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్,డి.సి.సి.బి చైర్మెన్ సూర్యనారాయణ,మాజీ మున్సిపల్ చైర్మెన్ తమ్మినేని గీత మార్క్ ఫెడ్ స్టేట్ డైరెక్టర్ ఏ రామకృష్ణ ,జిల్లా పార్టీ జనరల్ సెక్రటరీ , మొదలవలస రమేష్ ,తమ్మినేని విద్యా సాగర్ , సహకార సంఘం అధ్యక్షురాలు మాధవి పట్టణ మహిళా అధ్యక్షురాలు సునీత న్యాయవాది ,మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు విజయలక్ష్మీ , సిమ్మ మాధవి ,ఆమదాలవలస ఎంపిడిఓ ఆర్ వెంకట రావు ,పొందూరు ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు, బూర్జ ఎంపిడిఓ ఆర్ తిరుపతి రావు ,సరుబుజ్జిలి ఎంపిడిఓ బి.వి.ఎస్. ఎస్ ప్రసాద్ ,మున్సిపల్ కమీషనర్ రవి , మాజీ పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, ఏ.ఎం.సి మాజీ ఛైర్మెన్ అన్నెపు రాము, మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,,ఆర్టీవో అధికారులు, ఆటో యూనియన్ నాయకులు ,ఆటో డ్రైవర్లు , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్ సేవా పథకాన్ని ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తూ దసరా కానుకగా ఆటో డ్రైవర్లకు సేవలో పథకం ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభమైనం దున గుంతకల్లు నియోజక వర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి గుంతకల్లు పట్టణం నందు ఆటో డ్రైవర్లకు సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని పట్టణంలోని గుంతకల్లు బీరప్ప సర్కిల్ నుండి మార్కెట్ యార్డ్ వరకు ఆటో డ్రైవర్ల తో కలిసి భారీ ర్యాలీలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన నాటినుండి ఆటో డ్రైవర్లు ఎన్నో ఇబ్బందులకు గురవుతు న్నారు అని స్వయంగా తెలుసుకొని వారికి అండగా నిలవాలని ముఖ్య ఉద్దేశంతో ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలని సంకల్పంతో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో లేని ఆటో డ్రైవర్ సేవా పథకాన్ని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటోడ్రైవర్లకు సేవలో పథకం ప్రారంభించి ఒక్కో లబ్ధిదారు నికి 15000 రూపాయలు శనివారం రోజు వారి అకౌంట్లోకి జమ చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు అరకొరగా పదివేల రూపాయలు ఇస్తే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 15000 ఇచ్చిన ఘనత మన సీఎం చంద్రబాబు నాయుడు దిఅని తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు గుణ శేఖర్, రామన్న



చౌదరి, మార్కెట్ డైరెక్టర్ కేసీ హరి, పత్తి హిమబిందు ,సెక్రెటరీ ఫజిల్లా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండారు ఆనంద్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,అంజి,తలారి మస్తానప్ప, కౌన్సిలర్లు అరుణ, మెహర్ నిషా,రవీంద్ర కుమార్,వై సుధాకర్, కె.ఎల్, శీన ఆటో ఖాజా, మునయ్య,బిజెపి నాయకులు కొలిమి రామాంజ నేయులు, కృష్ణమూర్తి, మరియు కూటమి నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు మరియు మరియు ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈస్ట్ బాపట్లలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం౨ రైతులకు ఎర పంపిణీ



**బాపట్ల అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** శనివారం ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని నందిరాజు తోట రైతు సేవా కేంద్రంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎలుకల నివారణ కోసం అవసరమైన ఎర ను రైతులకు రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ, సాంబిరెడ్డి పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎడిఏ ధనరాజు, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, అగ్రికల్చర్ అసిస్టెంట్ రత్న మహాలక్ష్మీ, కందుల బాలకోటేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## చాగలమర్రిలో పాన్పుసేవ అలంకారంతో ముగిసిన దసరా వేడుకలు.....



**చాగలమర్రి , అక్టోబర్ 04(ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా జరిపించారు.దసరా 12 రోజులు అలంకారం కోసం రాయవేలూరు నుంచి సోము గురుకుల్ గారిని ఆహ్వానించి చేయిస్తుంటారు.ప్రతి సంవత్సరం అమ్మవారిని వివిధ రూపాల్లో చేస్తుంటారు.అదే విధంగా ఈ సంవత్సరం విజయదశమి పండగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు , గ్రామ ప్రజలకు కన్నులపండగ గా జరిగింది.శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ పూజారి పుల్లేటికుర్తి రాధాకృష్ణ విశేష పూజలు జరిపించారు.విజయదశమి పండగ అనంతరం వసంతోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సభ ఆధ్వర్యములో ఆర్యవైశ్యులందరికి అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణ బాబు,ప్రధాన కార్యదర్శి కూరపాటి రామకృష్ణ వర ప్రసాద్ , శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ , కమిటీ సభ్యులు , శ్రీ దేవి శరణవరాత్రుల కమిటీ సభ్యులు , ఆడిటర్లు , శ్రీ బుగ్గమల్లేశ్వర స్వామి అన్నసత్ర కమిటీ అధ్యక్షుడు కృష్ణం శివ ప్రసాద్ , కమిటీ సభ్యులు , శ్రీ అయ్యప్ప సేవా సమాజం అధ్యక్షుడు సుంకు జనార్ధన్ రావు , కమిటీ సభ్యులు , శ్రీ సాయి బాబా దేవస్థానం కమిటీ సభ్యులు , అవోపా అధ్యక్షుడు సుంకు రాజేష్ , కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## అర్ధ మండల దీక్ష ముగిసిన భవాని మాల........




**చాగలమర్రి , అక్టోబర్ 04(ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ దేవి శరణవరాత్రుల సందర్భంగా ముడియం ఉమామహేశ్వరి ( భవాని దీక్ష ) అర్ధమండల దీక్ష ధరించి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.విజయదశమి పండగ రోజు ఇరుముడి కట్టుకొని చాగలమర్రి నుంచి విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ముడియం సత్యనారాయణ సతీమణి ఉమామహేశ్వరి కుటుంబసభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యములో దసరా లడ్డు వేలం..........



**చాగలమర్రి , అక్టోబర్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ దేవి శరణవరాత్రుల సందర్భంగా దసరా పండగ చివరి రోజు వసంతోత్సవం సందర్భంగా అమ్మవారి లడ్డు వేలం నిర్వహించడం జరిగింది.ఈ వేలంలో చాలా మంది భక్తులు పాడగా తిరుపతి వాస్తవ్యులు మాలేపాటి లక్ష్మీనరసింహ కుమార్ 30,555/- తో లడ్డు వేలంలో దక్కించుకున్నారు.ఆలయ అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షములు ఉండాలని ప్రతి సంవత్సరం ఇలానే వేలం పాట పాడి గెలుపొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణ బాబు , ప్రధాన కార్యదర్శి కూరపాటి రామకృష్ణ వర ప్రసాద్ , కమిటీ సభ్యులు , ఆడిటర్లు , తదితరులు , పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతిని జయప్రదం చేయండి పిలుపు నిచ్చిన వెల్దుర్తి వాల్మీకి సంఘం




**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి అక్టోబర్ 04** ఈనెల ఏడో తారీఖున ఆది గురువు వాల్మీకి మహర్షి జయంతి మహర్షి వేడుకలు వెల్దుర్థి వాల్మీకి సంఘంలో జరుగనున్నాయని ఈ కార్యక్రమంలో వాల్మీకులతో పాటు సనాతన ధర్మాన్ని ఆచరించే హిందూ బంధువులందరు పాల్గొని విజయవంతం చేయాలని వెల్దుర్తి వాల్మీకి సంఘం అధ్యక్షులు గోపి నాథ్ నాయుడు కోరారు. ఆదికవి వాల్మీకి మహర్షి రామాయణ మహా కావ్యం రచించించి మానవజాతికి ఎన్నో గొప్ప మానవీయ విషయాలను, విలువలను , భోధించారని శ్రీరామ చంద్రుడి సేవలో తరించిన మహా పూజ్యనీయ ఋషి అని వాల్మీకి మహర్షి మానవజాతి సుఖసంతోశా లతో వర్ధిల్లడానికి రామాయణం మహాగ్రంథం ద్వారా మంచి దిశ నిర్దేశం చేశాడని వాల్మీకి మహర్షి పరమ పూజ్యనీయుడని, అందరివాడని అందరం పాల్గొని వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల వాల్మీకి నేతలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం'









**మైలవరం నియోజకవర్గంలో 2,724 మంది ఆటోడ్రైవర్లకు 4.08కోట్ల రూపాయలు ఎమ్మెల్యే వసంత వెల్లడి.**

**జి.కొండూరు:(సెప్టెంబర్ 04,ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శనివారం మైలవరంలోని బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే కార్యాలయం (తెలుగుదేశం పార్టీ కార్యాలయం) నుంచి నూజివీడు డౌన్ సెంటర్ వరకు రెండు కిలోమీటర్లకు పైగా ర్యాలీ నిర్వహించగా,ఈ ర్యాలీలో ఆటోవాలాలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్వయంగా ఆటో నడిపి అందరినీ ఉత్సాహ పరిచారు.అలాగే అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 'ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. సీఎం చంద్రబాబు అనంతపురం సభలో ప్రకటించిన విధంగా 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం అమలు చేశారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులైన డ్రైవర్ల ఖాతాల్లో రూ.15 వేలు చొప్పున నేరుగా రూ.436 కోట్లు జమ చేశారని,గత ప్రభుత్వంతో పోల్చితే 50 శాతం ఎక్కువ ఆర్థిక సహాయం అందజేశారు. లబ్ధిదారుల సంఖ్య కూడా 30 వేల వరకు పెరిగిందన్నారు.ఈ పథకం మేనిఫెస్టోలో హామీ ఇవ్వకపోయినా, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల ఆదాయం తగ్గిపోకుండా వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు.భారీ గ్రీన్ ట్యాక్స్ తగ్గింపుతో వాహనదారులకు ఉపశమనం కలిగిందని, ముఖ్యంగా, రాష్ట్రంలోని రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు ఖర్చు చేసి డ్రైవర్లకు గుంతల రోడ్ల సమస్య నుండి విముక్తి కలిగిందన్నారు.ఏ ఒక్క అర్హుడూ మినహాయింపు కాకుండా ప్రతి డ్రైవర్ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం చేరేలా ప్రభుత్వం ప్రత్యేక ఫిర్యాదు వ్యవస్థను, వాట్సాప్ ఆధారిత గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్ను ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు.అలాగే నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు స్పష్టం చేశారు. వర్షాల వల్ల మైలవరం-నూజివీడు రోడ్డు అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిందని,మరికొన్ని రోజుల్లో పనులు పూర్తి అవుతాయన్నారు. అలానే కందులపాడు-గణపవరం రోడ్డు, హెచ్. ముత్యాలం పాడు వద్ద వంతెన నిర్మాణానికి, ఇంకా రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు.అలాగే సీఎం చంద్రబాబు విద్యుత్ చార్జీల విషయంలో మొదటిసారి ట్రూ డౌన్ చేపట్టారన్నారు. దీనివల్ల కరెంటు ఛార్జిలు తగుతున్నట్లు ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు. గత ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలను దోచుకుందని,కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి తగ్గింపుతో వస్తువుల ధరలు, ప్రజలకు ఖర్చులు తగ్గినట్లు పేర్కొన్నారు.అలాగే గత ప్రభుత్వం చేసిన అప్పులు తాలూకు వడ్డీలు కట్టుకుంటూ, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు పేర్కొన్నారు.ఒక పక్క సంక్షేమ పథకాలు కూడా సొమ్ము పెంచి అందజేస్తున్నట్లు వెల్లడించారు. పింఛన్ సొమ్మును పెంచి ఇస్తున్నామన్నారు.అలాగే దీనివల్ల నెలకు రూ.2,700 కోట్లు ఖర్చు అవుతున్నాయన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15వేలు చొప్పున అందజేశామన్నారు. అలాగే 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణానికి నెలకు రూ.270 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. అలాగే మైలవరం నియోజకవర్గంలో 2,724 మంది ఆటో డ్రైవర్లకు రూ.4,08,60,000లు విడుదల చేసినట్లు వెల్లడించారు. జి.కొండూరు మండలంలో 586 మందికి రూ.87,90,000, ఇబ్రహీంపట్నం మండలంలోని 704 మందికి రూ.1,05,60,000లు, మైలవరం మండలంలో 355 మందికి రూ.53,25,000, రెడ్డిగూడెం మండలంలోని 327 మందికి రూ.49,05,000లు, విజయవాడ రూరల్ మండలంలోని 752 మందికి రూ.1,12,80,000లు విడుదల చేశారన్నారు. ఈ సందర్భంగానే ఆటో కార్మికులు సీఎం చంద్రబాబు నాయుడుకి, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో లేకుండానే తమ అవస్థలు అర్థం చేసుకున్న ప్రభుత్వం దసరా సందర్భంగా ఆర్థిక చేయూత నివ్వడం పట్ల ఆటో కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో...మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడిన వాళ్లకే జగనన్న గుర్తిస్తాడు:కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,మణి గాంధీ


**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు అక్టోబర్ 04** రాష్ట్రంలో జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వాళ్లని మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారు గుర్తిస్తారని కోడుమూరు సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా కోట్ల హర్షవర్ధన్ గారిని మరియు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా మణిగాంధీ నియమించినందుకు జగనన్నకు ధన్యవాదాలు తెలియజేశారు ఇదేవిధంగా రాబోయే రోజుల్లో స్థానిక ఎలక్షన్లు ప్రతిష్టాత్మక తీసుకొని కోడుమూరు నియోజకవర్గంలో వైసీపీ పార్టీ జెండాను రెప రెప లాడిస్తామన్నారు కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ ముందుగా మాజీ కూడా చైర్మన్ హర్షవర్ధన్ గారికి పూల బొకే ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ ఈ పదవి రావడానికి నాకు ఈ కారకులైన కోఆర్డినేటర్ సజ్జల గారికి జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి గారికి సమన్వయకర్త మాజీ కూడా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా వైసీపీ పార్టీని అందరి సహకారంతో మరొకసారి కోడుమూరులో జెండా ఎగరేస్తామని మా పైన నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చారని ఆ నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మౌలాలి చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి పట్టణ కన్వీనర్ ఆబెల్ మాజీ మార్కెట్ డైరెక్టర్ శేఖర్ నాయకులు అలీ నాగరాజ్ శీను కృష్ణ పాల్గొన్నారులి

# గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు పోరాడుదాం





**(ప్రజాజ్యోత్తి న్యూస్) కర్నూలు అక్టోబర్ 04** కర్నూలుకు తాగునీరు, రైతులకు సాగునీటి ఆవశ్యకత గుర్తించాలి గుండ్రేవుల ప్రాజెక్టు జిల్లాకు గుండెకాయ వంటిది నవంబర్‌లో ప్రాజెక్టు సాధనకు కర్నూలులో దీక్ష రైతులు, యువత, విద్యార్థులకు కేపియస్ అధినేత ఎం.శ్రీహర్ష పిలుపు సి.బెళగల్ మండల పరిధిలోని తుంగభద్ర నదిపై గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేలా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి పోరాడుతామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష పిలుపునిచ్చారు. శనివారం ఆయన సి.బెళగల్ మండల కేంద్రంతో పాటు సంగాల గ్రామ రైతులతో గుండ్రేవుల ప్రాజెక్టు ఆవశ్యకతపై చర్చించారు. అనంతరం తుంగభద్ర నది వద్ద గుండ్రేవుల ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా కోడుమూరులోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో ప్రజా సంఘాల నాయకులతో సమావేశమై, ప్రాజెక్టు ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో మన ప్రాంతం ఉందని, ఎందరో హేమాహేమీలు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించినా ప్రయోజనం శూన్యమైందని అన్నారు. దశాబ్దాల తరబడి కొనసాగుతున్న వెనుకబాటుతనానికి ఇప్పటికైనా పాలకులు, ప్రజలు ఒక్కటై మన ప్రాంతం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. వచ్చే నెలలో కర్నూలు నగరంలో ప్రజలు, రైతులు, యువత, విద్యార్థులతో కలిసి గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకు దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా కర్నూలు నగరానికి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడమే కాకుండా, జిల్లా రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టు జిల్లాకు గుండెకాయ వంటిదని, జిల్లా పాలకులు, రైతులు, యువత, విద్యార్థులు అందరూ గుర్తించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కేపియస్ సభ్యులు హరినాథ్ గౌడ్, సి.హెచ్. శ్రీనివాసులు, సురేష్, సోమశేఖర్, వెంకట్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా పర్యాటక అభివృద్ధి దిశగా క్యారవాన్ టూరిజం ప్రారంభం



**బాపట్ల అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పర్యాటకంగా విస్తృతంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో క్యారవాన్ టూరిజంను ప్రవేశపెట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐఏఎస్ తెలిపారు. శనివారం రాత్రి సూర్యలంక బీచ్ వద్ద జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావుతో కలిసి ఓజి డ్రీమ్‌లైనర్స్ లగ్జరీ క్యారవాన్ బస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యాటకులకు ప్రత్యేక అనుభవం అందించే విధంగా క్యారవాన్ టూరిజం కొత్త దిశ చూపుతుందని తెలిపారు.రాబోయే రోజుల్లో బాపట్లకు వచ్చే పర్యాటకులకు సమృద్ధి, విభిన్న అనుభూతి కలిగించేందుకు భోజన వసతి కొరకు చెఫ్, పర్యాటక ప్రదేశాల ప్రాముఖ్యతను వివరించడానికి గైడ్ వంటి సదుపాయాలు క్యారవాన్ లో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా వారం చివరి రోజుల్లో హైదరాబాద్ వంటి నగరాల నుండి వచ్చే పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ఉత్తమ అనుభూతి కల్పించాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ వాహనం వచ్చే శనివారం, ఆదివారం చీరాల బీచ్ వద్ద ప్రజల కోసం ప్రదర్శనకు ఉంచనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, జియో క్యారవాన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈ-క్రాప్ నమోదు గడువు పెంపు

**(ప్రజాజ్యోతి న్యూస్) వెల్దుర్తి అక్టోబర్ 04** ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఈ-పంట నమోదు గడువును ఈ నెల 25 వరకు పెంచినట్లు వ్యవ సాయ శాఖ డైరెక్టర్ డిల్లీరావు తెలిపారు. సామాజిక తనిఖీ, సవరింపులు, మార్పుచేర్పులకు ఈ నెల30 వరకు అవకాశం ఉంటుందన్నారు. తుది జాబితాను ఈ నెల31న రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించను న్నట్లు తెలిపారు. ఈసారి ఈ-కేవైసీని నోటిఫైడ్ పంటలకు మాత్రమే పరిమితం చేసినట్లు పేర్కొన్నారు.

## బాధితులకు తక్షణ న్యాయం కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాలు



**బాపట్ల అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో బాధితులకు ఆలస్యం లేకుండా న్యాయం జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇటీవల జిల్లాకు రూ.21.75 లక్షల నిధులు అందాయని, వాటిని వెంటనే బాధితులకు పరిహారంగా చెల్లించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గడిచిన తొమ్మిది నెలల్లో 44 కేసులు నమోదైందని, వాటిలో 26 కేసులు చార్జిషీటు దశలోకి వెళ్లగా, 18 కేసులు దర్యాప్తులో ఉన్నాయని తెలిపారు. సంఘటన జరిగిన 24 గంటల్లో కేసు నమోదు కావాలని, కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, భూ వివాదాలు, స్మశాన భూమి, తాగునీటి సమస్యలు అధికంగా ఉన్న గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, మహిళలు, బాలికలపై దాడులు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి నెల 30వ తేదీన పౌరహక్కుల దినోత్సవం నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా కమిటీలో కొత్తగా ఎంపికైన సభ్యులు దొడ్డ పోతురాజు, ఉన్నం సుధాకర్, కె. రిబ్కా, వేము భగవాన్ దాస్, కె. వెంకట ప్రసాద్, మిల్టన్, రాజా సాల్మన్, దాసరి ఇమ్మానియేల్ లకు నియామక ఉత్తర్వులు అందజేశారు. సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, కన్వీనర్ రాజదిబోరా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాపట్లలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సాయం రూ.10.28 కోట్లు ఖాతాల్లో జమ



**బాపట్ల అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'డ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లాలో 6,859 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు రూ.10.28 కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం శనివారం జరిగింది.కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్ పాల్గొని, బాపట్ల నియోజకవర్గానికి చెందిన 1,670 మందికి రూ.1.74 కోట్ల ఆర్థిక సాయం మెగా చెక్ రూపంలో అందజేశారు.జాయింట్ కలెక్టర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏడాదికి 15,000 రూపాయల ఆర్థిక సాయం అందిస్తూ డ్రైవర్ల వాహన ఫిట్నెస్ సర్టిఫికెట్లు, మరమ్మత్తుల ఖర్చుకు సహాయం అందిస్తున్నదని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 2.90 లక్షల మంది డ్రైవర్లకు రూ.436 కోట్లు ఈ రోజు జమ అయ్యాయని ఆయన వివరించారు.ముందుగా ఆటో, క్యాబ్ డ్రైవర్లు చీలు రోడ్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, సకల డ్రైవర్ల భాగస్వామ్యాన్ని చూపించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, ఆర్డీవో పి. గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రంగారావు, తహసిల్దార్ సలీమా, టిడిపి నాయకుడు గొల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పిల్లలవలస గ్రామంలో గ్రామసభ



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనుల గుర్తింపు కొరకు స్థానిక సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు ఆధ్వర్యంలో పొందూరు మండలం పిల్లలవలస గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జాబుకార్డులు కలిగి పని కోరిన కుటుంబాలకు 100 రోజుల పనులు కల్పించుటకు అవసరైన పనులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రణాళికలు రూపొందించారు. చిన్న , సన్నకారు రైతుల భూములలో పండ్ల తోటల పెంపకం , పశుగ్రాసం పెంపకం , గోకులం షెడ్ నిర్మాణం మొదలగు పనులు ఎంపికపై అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధి కొరకు పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జి కృష్ణమూర్తి , పి.ఎస్ ఎం భవాని శంకర్ , అగ్రికల్చర్ అసిస్టెంట్ కూన సుధీర్ , వెల్ఫేర్ అసిస్టెంట్ జి మీనా , సర్వేయర్ సి హెచ్ నాగమణి , మహిళా పోలీస్ పి అశ్వినీ , డి. ఏ రాజేంద్ర , ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు , నటరాజు , పోలారావు , ఫీల్డ్ అసిస్టెంట్లు వి అరుణ కుమారి , వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రక్కిలంక లో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తలారి

**తాళ్లపూడి,అక్టోబర్4, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్ల పూడి మండలం ప్రక్కిలంక గ్రామ వైకాపా సర్పంచ్ యాళ్ళ.స్వ ప్న ఆధ్వర్యం లో వైకాపా రాష్ట్ర వాణిజ్య విభాగ సెక్రటరీ యాళ్ళ. బాబురావు కొవ్వూ రు వైసిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తలారి సమక్షంలో నాయకులు, కార్యకర్తలు సమావేశం అయ్యారు. అనంతరం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తలారి వెంకట్రావు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబు అబద్ధపు హామీలు ఇచ్చి బూటకపు మాటలతో అధికారం చేజిక్కించుకు న్నారని అన్నారు. ఒక ప్పుడు చంద్ర బాబు నాయుడు పవన్ కళ్యాణ్ ను తిట్టి ఇప్పుడు దొంగలంతా కలిసి ఒక కూటమిలా ఏర్పడి ప్రజలను మోసం చేస్తున్నారు అని అన్నారు. అధికా రంలోకి వచ్చి న తర్వాత చంద్ర బాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మరొకసారి గుర్తు చేశారు. కూటమి 15 నెలల పాలనలో ఇప్పటి వరకు సుమారు 81 వేల కోట్లు ప్రజలు మోసపోయా రని అ న్నారు. అలాగే అమ్మ ఒడి కూడా అంతంత మాత్రం గానే విద్యార్థులు తల్లిదండ్రులకు అందుతున్నాయని అన్నారు. సంవత్సరానికి 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని లేదంటే నిరుద్యోగ భృతిరూ. 3 వేలు ఇస్తానని ఇవ్వకపోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. మహిళలకు నెలకు 15 వందల రూపాయలు గాల్లో



కలిసిపోయిం దన్నారు. అంతే కాకుండా మహిళల ను రైతులను విద్యార్థులను అంద రినీ మోసం చేసిన ఘనత చంద్రబా బు నాయుడు కే దక్కుతుందని అన్నారు. ఇలా ఇచ్చిన హామీలు అ న్ని బూటకమేనని అన్నారు. ప్రజలు ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మాట ఇవ్వడం ఆ మాట ని నిలబెట్టుకోలేక పోవడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఈ కార్యక్రమం లోఎంపీపీ జొన్నకూటి. పోసిరాజు, రాష్ట్ర పబ్లిసిటీవింగ్ ప్రధానకార్యదర్శి గూడా. విజయ రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధానకార్య దర్శి పిట్టా.శ్రీనివాస్, వైకాపా జిల్లా యాక్టవీటి సెక్రెటరీ వంబోలు. పోసి బాబు,జిల్లా ఉపాధ్యక్షులు కాక ర్ల .వెంకటేశ్వరరావు, మాజీ ఏఎంసి చైర్మన్ వల్లభశెట్టి. శ్రీనివాస్, గజ్జరం సర్పంచ్ గండి.రాంబాబు, పెద్దేవం సర్పంచ్ తిగిరిపల్లి. వెంకటరా వు,ఎంపీటీసీగుంటి.చిన్నబ్బాయి, బట్టు. సుబ్బారావు ,వైకాపా మండల ప్రధాన కార్యదర్శి సిర్రా.గంగారావు, కొల్లి. దుర్గారావు, ఒరిగేటి. అశోక్, కవల.నాగేశ్వరరావు, , పెండెం. పోసిబాబు, కడుగుల. రజిని, కొయ్య. దుర్గారావు, మరియు వైకాపా నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నిర్మాణంలో ఉన్న అంకాలమ్మ తల్లి గుడిని సందర్శించిన ఎమ్మెల్యే



**గోపవరం అక్టోబర్ 4( ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు అట్లూరు మండలం మన్యం వారి పల్లె గ్రామంలోనిర్మాణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ తల్లి గుడిని బద్వేల్ శాసన సభ్యురాలు డాక్టర్ దాసరి సుధా సందర్శించడం జరిగింది మన్యం వారి పల్లె గ్రామ ప్రజలు గుడి అభివృద్ధికి మీ సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు. అందుకు శాసనసభ సభ్యురాలు డాక్టర్ దాసరి సుధా గారు గుడి గురించి వివరాలు తెలుసుకున్నారు గుడికి నీటి సమస్య కొరత ఉందని అందుకు ఎంపీ నిధులు ద్వారా బోరు మోటర్ మంజూరు చేయిస్తానని ఆమె చెప్పారు. బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కె.వి రమణారెడ్డి అట్లూరు మండల మాజీ మండల .అధ్యక్షులు మాజీ స్టేట్ మినరల్ డైరెక్టర్ ముడమాల బాలముని రెడ్డి .అట్లూరు మండల వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు ముడమాల ప్రభాకర్ రెడ్డి . వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నవోలు బ్రహ్మానంద రెడ్డి . వంకెల పోలిరెడ్డి రెడ్డి వైయస్సార్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో కదిలిన కూటమి నాయకత్వం ఆటోవాలా బాబా ఫక్రుద్దీన్..





**ఉదయగిరి అక్టోబర్ 4(ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రమైన ఉదయగిరి సర్కిల్ నుండి ఆటో డ్రైవర్లు ఆటోలతో టీటీడీ కల్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆటో డ్రైవర్లు నిర్వహించిన ర్యాలీలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆటోను నడిపి ఆటో వాళ్ళకు మద్దతుగా నిలిచారు అనంతరం టిడిపి కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ఆయనకు ఆటో డ్రైవర్లు యూనియన్ నాయకులు ముఖ్య అతిథులకు శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏ యు టి సి ప్రెసిడెంట్ బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం టిడిపి అన్నారు పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు అన్ని వర్గాలను సమతుల్యంగా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలతో కూటమి నాయకత్వంలో ఆటోవాలా కదిలిందని ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం తరిస్తుందని వారి సంక్షేమానికి 436 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్ కు ఏడాదికి 15000 రూపాయలు చొప్పున అందిస్తుందన్నారు ఆటో మ్యాక్స్ క్యాబ్ మోటర్ క్యాబ్ డ్రైవర్లకు ఈ పథకం వర్తిస్తుందని ఆయన తెలియజేశారు రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 90 వేల 669 మందికి 436 కోట్లు కోటను ప్రభుత్వం ఖర్చు చేసిందని బాబా ఫక్రుద్దీన్ అన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా 1406 మంది డ్రైవర్లకు రెండు కోట్ల పది లక్షల 90 వేల రూపాయలు లబ్ది కూటమి ప్రభుత్వం చేకూర్చుందన్నారు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిరంతరం నియోజకవర్గ ప్రజల కోసం ఉదయగిరి అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శ్రమిస్తున్నారని ఆటో డ్రైవర్ల యూనియన్ లీడర్ బాబా ఫక్రుద్దీన్ ఎమ్మెల్యే కాకలు సురేష్ ను కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కంభం విజయరామరెడ్డి జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు రాజకీయ కార్యదర్శి మాలెపాటి చైతన్య రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డి మద్దసాని వెంకటేశ్వర్లు యాదవ్ గడ్డం వెంకటేశ్వర్లు అల్లిక మధు గండిపాలెం ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడుసుపల్లి వెంకటసుబ్బయ్య మండల కన్వీనర్ సిహెచ్ బయన్న సీనియర్ నాయకులు గూడా నర్సారెడ్డి కప్ప ప్రభాకర్ చింతల శ్రీనివాసులు పేలపూడి వెంకటరత్నం గుండెల గురువారెడ్డి చంద్రా మధుసూదన్ రావు బీజం కృష్ణారెడ్డి పోలినేని చంద్రబాబు పులిగుంట్ల మధుమోహన్ రెడ్డి తిరుమల్ రెడ్డి బిజెపి అధ్యక్షులు విజయలక్ష్మి నారాయణరెడ్డి కల్లూరి సురేందర్ రెడ్డి మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి మట్ల రామయ్య, మట్ల లక్ష్మయ్య ,కలివెల జ్యోతి ,చీకటి రవీంద్రబాబు, శ్రీధర్ల మల్లికార్జున, నియోజకవర్గంలోని తాసిల్దారులు ఎంపీడీవోలు ఆటోడ్రైవర్లు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడికి సత్కారం....




**కావలి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** లోక్ ఆదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డికి సత్కారం లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి కి కావలి సబ్ జైల్లో అభినందనలతో సత్కరించిన కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్ రావు సబ్ జైల్ అధికారి చిన్న సుబ్బయ్య మాలకొండ రెడ్డిని ఘనంగా సత్కరించారు.ఖైదీల సంక్షేమ దినం సందర్భంగా జైలు అధికారి మాట్లాడుతూ ప్రజలకు చట్టాలు పట్ల అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న మాలకొండరెడ్డిని ఈ సందర్భంగా సత్కరించారు.కావలి లోక్ అదాలత్ సభ్యులుగా మరియు జిల్లా సెంట్రల్ జైల్ సోషల్ ఇంక్యుబేషన్ సెంటర్ సభ్యులుగా ఖైదీలకు కౌన్సిలింగ్ ఇవ్వడం నేరాలకు వ్యసనాలకు దూరంగా జీవించాలని వారికి అవగాహన కల్పిస్తూ ఉంటున్నారు,అలాగే ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు చట్టాల పట్ల ప్రాథమికంగా అవగాహన కల్పిస్తూ సమాజాన్ని మేల్కొల్పుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది ఐ.సాయిప్రసాద్ జైలు సిబ్బంది లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

# . కూటమి పాలనంత అవినీతి అక్రమాలు

**ప్రతి నాలుగు మద్యం బాటలలో రెండు కల్తీ బాటళ్ళు**

**తొలి ఏడాది లోనే మద్యం లో 10000 కోట్ల రూపాయలు దోపిడి**

**తాగడానికి నీళ్ల బాటలు దొరకని పల్లెల్లో కూడా మద్యం బాటళ్ళు అమ్మకం**

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**

**రాయచోటి అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతున్నది తాగడానికి నీళ్ల బాటల్లో పాల ప్యాకెట్లు దొరకని పల్లెల్లో కూడా మద్యం బాటిళ్ళు దొరుకుతున్నవి కూటమి పాలనలో. నకిలీ మద్యం భారీ ప్లాంట్ గుట్టురట్టు చేసిన అన్నమయ్య జిల్లా. ములకలచెరువు పోలీసులు కళ్ళు చెదిరేలా టిడిపి నేత అక్రమ సామ్రాజ్యం.పెద్ద పెద్ద డ్రమ్ములు,యంత్రాలు, మోటార్లు వినియోగం.నకిలీ మద్యం తయారీ ప్లాంట్ నిర్వాహకుడు టిడిపి నేత కట్టా సురేంద్రనాయుడు.కడప చిత్తూరు అనంతపురం ఉమ్మడి జిల్లాలకు కల్తీ మద్యం సప్లై చేస్తున్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ. కూటమిపాలనంత అవినీతి అక్రమాలే నకిలీ మద్యం తయారు చేస్తున్న కూటమి నాయకులు కల్తీ మద్యం తయారీలో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్.కూటమిపాలన వచ్చి 18 నెలలు గడుస్తున్న ఇప్పటికీ అక్రమ అరాచకలు రాజ్యమేలుతున్నది. ఇసుకను దోచేస్తున్నారు. మట్టిని దోచేస్తున్నారు. భూములను దోచేస్తున్నారు. కూటమి నాయకులు చంద్రబాబు గారు ఎన్నికలకు ముందు నాణ్యమైన మద్యం అందిస్తానని చెప్పి ఇప్పుడు కల్తీ మద్యం అందిస్తూ. చివరికి ప్రజల ఆరోగ్యాన్ని కూడా పాడు చేస్తున్నారు ఓటమి నాయకులు కల్తీ మద్యం



తయారు చేసి వేల కోట్ల రూపాయలు దోచుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు కూటమి ప్రభుత్వంలో ఇన్ని జరుగుతున్న చోద్యం చూస్తున్నరూ అంటే బాబుగారి కనుసన్నల్లోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయి అన్నమాట ఇది నిజమా.? బాబు గారు లోకేష్ గారు పవన్ కళ్యాణ్ గారు. పోతే ప్రజలు పోతారులే కూటమి నాయకుల సంపద సృష్టి దేయంగా కూటమి పాలన సాగిస్తున్నారు. కల్తీ మద్యం తాగి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కిడ్నీలు లివర్లు పాడై ఆరోగ్యశ్రీ కూడా లేక ఉన్న ఆస్తులు అమ్ముకొని లక్షల రూపాయలు ప్రైవేట్ ఆసుపత్రులు వారికిచ్చి చివరికి చనిపోయే పరిస్థితి వస్తున్నది. బాబు గారికి ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేదులే అని వాపోతున్నారు రాష్ట్ర ప్రజలు. గిరిజన బాలికపై గ్యాంగ్ రేప్ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువు.అల్లూరి జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి 14 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన ఇద్దరు యువకులు లంబసింగి నుంచి తీసుకెళ్లి విశాఖలో మూడు రోజులపాటు అత్యాచారం చేశారు ఇవే కాకుండా మరి ఎన్నో అత్యాచారాలు హత్యలు జరుగుతున్న బాబు గారికి చీమకుట్టినట్టు కూడా లేదు వారు మాత్రం సోషల్ మీడియా వారి పైన తప్పుడు కేసులు పెట్టుకుంటూ కళ్ళు మూసుకొని దసరాష్ట్రుడువలె పరిపాలన సాగిస్తూన్నారు. బాబు గారు మహిళలకు ఆడబిడ్డలకు రక్షణ కరువై మానభంగాలు చేసి హత్యలు చేస్తున్నకూడా. కూటమి నాయకుల సంపద సృష్టే ధ్యేయంగా సాగిపోతున్నాది కూటమి ప్రభుత్వం. అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సార్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్. సర్పంచ్ నాగయ్య. కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు..

## కల్తీ మద్యం తయారు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి

**మద్యం మాఫియా నుంచి ప్రజలను కాపాడుకుందాం**

**కల్తీ మద్యం తయారును ప్రోత్సాహిస్తున్న రాజకీయ నేతలను బహిష్కరించాలి**

**కల్తీ మద్యం సూత్రధారులు ఎవరో ప్రజలకు తెలియజేయాలి**

**కల్తీ మద్యం తయారీని పూర్తిగా అణిచి వేయాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 4 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా మొలకలచెరువులో కల్తీ మద్యం తయారు చేస్తున్న యూనిట్ పై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేసి పెట్టుకోవడం అభినందనీయ మని ఇలాంటి మద్యం మాఫియా కఠినంగా శిక్షించాలని, కల్తీ మద్యం తయారీ దారులను ప్రోత్సాహించేవాళ్ళు ఏ రాజకీయ పార్టీలో ఉన్న సరే వారిని ఆ పార్టీ అధిష్టానం తక్షణమే బహిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఇలాంటి కల్తీ మద్యం తయారీ వల్ల పేద ప్రజలు, కష్టజీవుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని. ఈ వ్యవహారానికి నిజమైన సూత్రధారులు ఎవరో ప్రభుత్వము ప్రజలకు తెలియజేయాలని కోరారు ప్రజల ఆరోగ్యం, ప్రాణ భద్రతకు భంగం కలిగించే కల్తీ మద్యం తయారీని అన్నమయ్య జిల్లాలో పూర్తిగా అణచివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, ఈ అక్రమ కల్తీ మద్యం వలన అనేకమంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మద్యం స్పిరిట్ తయారు ఇలాంటి సంఘటనపై కఠినంగా చర్యలు ఉండాలని, బెల్ట్ షాపులు అమ్మకాలు జరుపుతున్న వారిపై కఠినంగా చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు మదనపల్లి తో పాటు జిల్లా అంతటా మద్యం కొనుగోలు షాపుల వద్దనే మద్యం షాపుల యజమానులు మద్యం తాపిస్తున్నారని, ఇలాంటి షాపల లైసెన్స్ లు రద్దు చేసి షాపు యజమానులపై కేసులు నమోదు చేయాలని లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com